వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 8, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## ప్రైవేటు ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**



5లో...

కలెక్టరేట్ (మట్టేవాడ), ప్రభాతవార్త : జిల్లా లోని ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కొరకు బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా

## కాంగ్రెస్ పార్టీ... ఫోర్‌ట్వంటీ హామీలు అమలు చేయాలి

- రాహుల్ గెలిచేది లేదు..
- ఆరుగ్యారంటీలు అమలయ్యేది లేదు..!!
- మాజీ మంత్రి హరీష్‌రావు



వివరాలు 8 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420హామీలు అమలు చేయాలని మాజీ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామ పరిధిలోగల ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జనగామ నియోజకవర్గ ముఖ్యనాయకులు, కర్యకర్తలతో సమావేశంను జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు టి.హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ పార్టీ అధినేత కేసీఆర్‌కు జనగామ అన్నా ఈ ప్రాంత ప్రజలన్నా ప్రత్యేక ప్రేమానురాగాలు ఉంటాయని, నియోజకవర్గంలో మూడవసారి హ్యాట్రిక్ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఇది ఎక్కువ కాలం కాదన్నారు. మనం అనేక ఉద్యమాలు చూశామని, మనది ప్రజాపక్షం అని ఎంతోమంది ఉద్యమకారులను అందించిన చరిత్ర జనగామది అన్నారు. కాంగ్రెస్ వారు రోజు వారి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారి మొఖానికి జనగామకు నీళ్లు ఇచ్చారా దేవాదుల ద్వారా నీళ్లు అందించిన ఘనత

## వైభవంగా ఆలయాల శుద్ధి పండుగ

- మేడారంలో సమ్మక్క గుడి, కన్నెపెల్లిలో సారలమ్మ ఆలయం శుద్ధి
- గుడిలో ఎర్రమట్టితో దేవత ప్రతిమను అలంకరించిన మహిళలు
- మంగళహారతులతో దేవతకు దీప, ధూప నైవేద్యాలు
- పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ



వివరాలు 2 లో..

మేడారం, ప్రభాతవార్త : ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న దేవతల పండుగలను నిర్వహించడం ఆన వాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఆలయాల పండుగ అత్యంత వైభవంగా బుదవారం నిర్వహించారు. మేడారంలోని సమ్మక్క గుడిలో పూజారులు మంచినీటితో శుద్ధి చేశారు. పూజార్ల ఇండ్లలోని మహిళలు గుడిలోని దేవత ప్రతిమను ఎర్రముగ్గుతో అలికి ముగ్గులు పెట్టి అలంకరించారు. సమ్మక్క పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో నుండి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులు అయిన ఆడబిడ్డలు మంగళహారతులతో బయలుదేరి డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలను తీసుకుని గుడికి చేరారు. గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి గ్రామపెద్దలు, పూజారులు, గుడిలోకి వెళ్ళారు. గ్రామస్తులు, పూజారులు బుధవారం ఉదయాన్నే అడవిలోని గుట్ట నుండి కొత్తగా మొలిచిన గుట్ట గడ్డిని తీసుకుని వచ్చి ఊరిలో ఉంచారు. ఎవ్వరూ చూడని సమయంలో ఆ గడ్డిని తీసుకుని వచ్చి గుడిపై కప్పారు. ఆ తరువాత గుడిలోని పైభాగాన జనపనారను కట్టారు. శాస్త్రం ప్రకారంగా పూర్వ కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

## పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా.. నిర్వహించాలి

16లో..

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



లింగాలఘణపురం, ప్రభాతవార్త : పారి శుధ్య కార్య క్రమాలను పకడ్బందిగా నిర్వహించాలని, అలాగే ప్రజాపాలన మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుల వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య తెలిపారు. బుధ వారం నుంచి ప్రారంభమైన పారి శుధ్య వారోత్సవాల కార్య క్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివ లింగయ్య లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య వారోత్సవాల గ్రామసభను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు

## పార్లమెంట్ ఎన్నికల వేళ.. రగులుతున్న రాజకీయం

2 లో..

- కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ మాటల యుద్ధం
- ఎంపి సీట్లు గెలుపే లక్ష్యంగా పార్టీల కసరత్తు

వివరాలు 2 లో..



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ఏప్రిల్ 16న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రండరాజకీయం రగులుతుంది. పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధంతో రాజకీయం రసవత్తరంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ సీఎం కేసిఆర్ రండ అనే అనుచిత వాఖ్యలను నాడు వాడటం సంచలనం సృష్టించింది. కాగా

# ఏజెన్సీ ఏరియాలో అక్రమ కట్టడాలు

**-పట్టించుకోని అధికారులు**

**-ప్రభుత్వ నిబందనలకు తూట్లు**

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నర్సంపేట శివారు రాజుపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ ఏరియా భూములలో అక్రమ కట్టడాల జోరు కొనసాగుతూనే ఉంది. ఈ కట్టడాలను నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు ప్రజాప్రతినిదులు పట్టించుకోక పోవడం వల్ల ప్రభుత్వ నిబంధనలు గాలికి పోతు న్నాయి. రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని భూములు 1/70 చట్టం పరిధిలోకి వచ్చాయి. ఈ చట్టం ప్రకారం ఈ ఎరియాలో ఉన్న భూములు ఎన్నో సంవత్సరాల క్రింది నుంచి అటవీ భూములుగా చూపించ బడ్డాయి. ఆదివాసీ తెగలు, గిరిజనులు ఈ భూముల్లో ఉండే అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుంది. ఈ భూములు వారసత్వం కింద అనుభవించాలే తప్పా ఎలాంటి క్రయ విక్రయాలు, అక్రమ పంటల సాగు చేయకూడదు. అయితే ఎన్నో ఎండ్ల నుంచి అక్రమ సాగులతో పాటు అక్రమ నిర్మాణాలు కూడా కొనసాగుతున్నాయి. నర్సంపేట మండలంలో రాజుపేట గ్రామపంచాయతీ మాత్రమే ఈ చట్టం పరిధిలోకి వస్తుంది. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన తర్వాత ఈ భూముల్లో రియల్టర్లు పాగా



వేసి ప్రభుత్వ నిబంధనలకు తుట్లు పొడిచి యదేచ్చగా భూములు కొనడం ప్లాట్లుగా చేసి విక్రయించడం జరుగుతుంది. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడి తర్వాత అడ్డగోలు అనుమతులతో యదేచ్చగా ఇండ్ల నిర్మాణం కొనసాగుతుంది. వీటన్నింటిని నియంత్రించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం భూము లన్ని పెద్ద పెద్ద బంగ్లాలతో దర్శనమి స్తున్నాయి. దీనికి తోడు ఈ ప్రాంతం నుంచి 365 జాతీయ రహదారి పోవడం వల్ల భూముల ధరలకు డిమాండ్ పెరిగింది. జాతీయ రహ దారులకు ఇరువైపుల షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు పెద్ద పెద్ద భవనాలు వెలుస్తున్నాయి. సంబందిత గ్రామపంచాయతీ వారు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నప్పటికి నిర్మాణ దారుల ఆగడాలు మాత్రం తగ్గడం లేదు. ఇదిలా ఉంటే అక్రమ కట్టడాలు అధికారులకు, ప్రజాప్రతి నిదులకు కాసుల పంట కురిపిస్తుందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏజెన్సీ భూముల కేటాయింపు ప్రభుత్వానికి ఒక లక్ష్యం అయితే ఈ ప్రాంతం వారు ఆ లక్ష్యలకు తూట్లు పొడుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో పాటు క్రయ విక్రయాలు చేపడుతూ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. రెవిన్యూ అధి కారులు ప్రత్యేక దృష్టి పెట్టి వీటిని నియంత్రిం చాల్సి ఉండగా ఏమాత్రం పట్టించు కోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.ఇ ఎక్కడ ఖాళీ స్థలం కనపడితే అక్కడ చెరువు మట్టి మొరంతో చదును చేసి ఫ్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. రియల్టర్లకు మాత్రం భూములు కాసుల వర్షాన్ని కురిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏజెన్సీ భూములపై ప్రత్యేక శ్రద్ధపెట్టి వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా పంచాయతీ కార్యదర్శిని అక్రమ కట్టడాలపై వివరణ కోరగా నిర్మాణాలకు తాము గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు ఇస్తున్నప్పటికి ఎవరు ఖాతరు చేయడం లేదని వాపోయారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తాము చర్యలు తీసుకుంటు న్నప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు.

# పార్లమెంట్ ఎన్నికల వేళ.. రగులుతున్న రాజకీయం

**మొదటి పేజి తరువాయి :**

అదే తరహాలో ప్రస్తుతం కాంగ్రెస్ వాళ్ళు రండ అనే పదాన్ని పత్రికా ముఖంగా వాడటం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీల మధ్య అగ్గిరాజేసింది. పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ బిఆర్ఎస్ పార్లమెంటరీ విస్తృత సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలను చేయడమే కాకుండా తన కాళ్ల చెప్పుచూపుతు పర్శ పదజాలంతో తిట్టడం కాంగ్రెస్ శ్రేణులు పోటాపోటిగా మాజీ ఎమ్మెల్యే బల్కసుమన్ వాఖ్యలను నిరసిస్తూ శవయాత్రలు చెప్పుల దండలు వేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పత్రికా ముఖంగా బల్కసుమన్‌పై మండిపడటంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. బల్కసుమన్ చేసిన అనుచిత వాఖ్యలపై రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దిష్టిబొమ్మ దహనాలతో జిల్లా అట్టుడికింది. పార్లమెంట్ సీట్లపై గురిపెట్టిన అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా సీఎం రేవంత్ అడుగులు వేస్తుండటం అధికార పార్టీ లోపాలను బిఆర్ఎస్ అదిష్టానం ఎత్తిచూపే నేపథ్యంలో కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలు రంగంలోకి దిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైన బిఆర్ఎస్ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి కొన్ని సీట్లయినా సాధించే దిశగా బిఆర్ఎస్ అదిష్టానం ఆచితూచి అడుగులు వేస్తుంది. ఎమ్మెల్సీ కల్లకుంట్ల కవిత ఇటీవలనే మహాత్యజ్యోతిరావుపూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలని జిల్లాల వ్యాప్తంగా రౌండ్‌టెబుల్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏప్రిల్ 11 పూలే జయంతిలోపే అసెంబ్లీలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అల్టిమేటం జారీ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అటు కాంగ్రెస్ శ్రేణులు ఇటు బీసీ సంఘాలు ఎమ్మెల్సీ కవితకు కౌంటర్ ఇచ్చే నేపథ్యంలో రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. కాగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ బిజెపి పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేటమొదలెట్టారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా అందులో 12 నుండి 15 వరకు అసెంబ్లీ స్థానాలను గెలువాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అదిష్టానం వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని జిల్లాల్లో బలంగా ఉన్న బిజెపి పార్టీ సైతం 4 నుండి ఐదు స్థానాలపై గురిపెట్టి వ్యూహరచన చేస్తోంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎలాగైనా 5 నుంచి పది స్థానాలను గెలుచుకోవాలని పావులు కదుపుతుంది. ఏప్రిల్‌లో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కడుతారో వేచి చూడాల్సిందే.

# వైభవంగా ఆలయాల శుద్ధి పండుగ

**మొదటి పేజి తరువాయి :**

**-మళ్లీ బుధవారం మండెమెలిగే పండుగ**

పండుగల్లో భాగంగా రెండవ ఘట్టమైన మండెమెలిగె పండుగను మళ్ళీ బుధవారం నిర్వహిస్తామని పూజార్లు తెలిపారు. ఈ దేవత పండుగల్లో చివరి ఘట్టమన్నారు. ఈ పండుగల్లో మూడు భాగాలుగా చేస్తామని, మొదటి భాగం దేవత గద్దెలను శుద్ధి చేస్తామని, మూడవ ఘట్టమైన ఊరి పొలిమేరల్లో ధ్వజస్థంభాలను ప్రతిష్ట చేయడం, ఇందులోనే గ్రామదేవతల పండుగను నిర్వహిస్తామని, చీర సారెలను పెట్టి మొక్కులు ఇస్తామని, దీంతో దేవతల పండుగలు ముగుస్తాయని తెలిపారు.

**-21న మహాజాతర ఘట్టం ప్రారంభం**

ఈ నెల 21న కుంభమేళాగా పేరుపొందిన మహాజాతర ఘట్టం ప్రారంభం అవుతుంది. కోట్లాదిమంది భక్తులు వెయ్యి కండ్లతో ఎదురుచూసే సమ్మక్క, సారలమ్మ దేవతలు గుట్టల నుండి పయనమై భక్తుల మధ్యకు వస్తారు. గద్దెలను చేరుకుని భక్తుల మొక్కులను



తీసుకుని దీవెనలు అందిస్తారు. బుధవారం ప్రారంభమైన ఈ పండుగ గురువారం, శుక్రవారం మూడు రోజుల పాటు పున్నమి వెన్నెలలో మాఘశుద్ధ పౌర్ణమి రోజున, కన్నెపెల్లి



నుండి సారలమ్మ (సమ్మక్క బిడ్డ), కొండాయి నుండి గోవిందరాజులు (సమ్మక్క అల్లుడు), పూనుగొండ నుండి పగిడిద్దరాజు (సమ్మక్క భర్త) బుధవారం రోజు గద్దెలకు సాయంత్రం చేరుకుంటారు. గురువారం రోజున ప్రభుత్వ లాంఛనాలతో హైమస్ లైట్ల వెలుతూరులో చిలకలగుట్ట నుండి డోలు వాయిద్యాలతో తుపాకీ శబ్దాలతో గుట్ట దిగి భక్తులు మొక్కుతున్న మొక్కుల నడుమ గద్దెలపై సమ్మక్కను ప్రతిష్ట చేస్తారు. దీంతో భక్తుల మొక్కులు చెల్లించుతారు. శనివారం రోజున తిరిగి వన ప్రవేశం చేస్తారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధ్యక్షులు సిద్దబోయిన అరుణ్‌కుమార్,



సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ య్య, సిద్దబోయిన బొక్కెన్న, సిద్దబోయిన స్వామి, సిద్దె బోయిన పాపారావు, సిద్ద బోయిన వెంకటేశ్వర్లు, సిద్ద బోయిన బోజారావు, సిద్ద బోయిన జనార్దన్, ఘట్టం సమ్మ య్య, సిద్దబోయిన దశరథం, తదితరులు పాల్గొన్నారు.



# మేడారంలో అపశృతి ..!

**-జంపన్నవాగులో ఈతకు వెళ్ళి భక్తుడు దుర్మరణం**

**-కొత్తూరు కాజ్వే వద్ద వాగులో జరిగిన దుర్ఘటన**

**-లక్నవరం మత్స్యశాఖ సంఘం గజ ఈతగాళ్ళు గాలించగా మృతదేహం లభ్యం**

మేడారం, ప్రభాతవార్త :



మేడారంలోని దైవదర్శనానికి వచ్చిన భక్తుల్లో కొంతమంది జంపన్నవాగు సమీపంలో చెట్ల కిందే విడిది చేశారు. మహిళలు వంటవార్పు చేస్తున్న క్రమంలో మగవాళ్ల కొత్తూరు కాజ్వే వద్దకు వెళ్ళి జంపన్నవాగులో ఈతకు వెళ్ళారు. వరద ప్రవాహం పెరగడంతో ఇసుక తవ్వకాల్లో భాగంగా కాజ్వే వద్ద పెద్ద గొయ్యి పడింది. ఈతరాని ఆ భక్తుడు నీళ్ళల్లో మునిగాడు. ఈ విషయం ఎవరి కంట పడలేదు. స్నానం చేయడం కోసం వాగు వద్దకు వచ్చిన కుటుంబసభ్యుడు రాకపోవడంతో ఆ కుటుంబసభ్యులందరూ కూపీ లాగారు. సాయంత్రం వరకు కూడా జాడ తెలియలేదు. ఈ క్రమంలో తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ఈ సంఘటనపై ఫిర్యాదు చేశారు. అప్పటికే 24 గంటలు గడిచి పోయింది. ములుగు డీఎస్పీ ఆధ్వర్యంలో తాడ్వాయి ఎస్సై, పస్ర సీఐ సహాయ చర్యలు చేపట్టారు. గోవిందరావుపేట మండలంలోని లక్నవరం మత్స్యశాఖ సహాకార సంఘం అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో గజ ఈతగాండ్లు కొత్తూరు కాజ్వే వద్ద బుధవారం ఉదయం నీళ్ళల్లో దిగి గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 4 గంటల వరకు మృతదేహాన్ని వెలికి తీశారు.వాగులో దిగి మృతదేహాన్ని తీసిన గజ ఈతగాళ్ళ సహాయం మరువలేనిదని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. మత్స్యశాఖ సంఘం సభ్యులు యట రఘు, కుక్క సుమన్, కొక్కెల పోశాలు, గంగనేని మహేష్, రెడ్డబోయిన వెంకటేష్, తిమ్మనబోయిన నర్సయ్య, మట్టపెల్లి సతీష్, వీళ్లను తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పస్ర సీఐ శంకర్ అభినందించారు. కుటుంబసభ్యులు మృతదేహంపై పడి రోధించసాగారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు.

# గడపగడపకు ఝాన్సమ్మ చీరెల పంపిణీ

పెద్దవంగర,ఫిబ్రవరి7,ప్రభాతవార్త

మండలం లోని వడ్డెర కొత్తపల్లి గ్రామంలో గడప గడపకు ఝాన్సమ్మ చీరెల పంపిణీ కార్య క్రమంలో భాగంగా పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేం దర్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వి నిరెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేం దర్ ఆధ్వర్యంలో బుధవారం చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, విజయపాల్‌రెడ్డి, దేవెందర్‌రెడ్డి, సోమ రాజశేఖర్, రంగు మురళి, బీసు హరికృష్ణ, సైదులు, గోపాల్ నాయక్, యశోద, బండారు వెంకన్న, రవి, వెంకన్న, మోహన్ రావు, విజయ్‌కుమార్, సోమేశ్వర్, వెంకన్న, స్వర్ణలత, లచ్చిరాం, ఉప్ప లయ్య, ప్రశాంతన తదితరులు పాల్గొన్నారు.



# అనుచిత వాక్యలు చేయడం మానుకోవాలి

గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మతిభ్రమించి స్థాయి మరిచి అనుచిత వాక్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయ కులు గుండా వెంకటరెడ్డి, మండల కార్య నిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టి మాజీఎమ్మెల్యే బాల్కన్ సుమన్ రేవంత్‌రెడ్డిపై చేసిన వాక్యలపై నిరసిస్తు మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో బుధవారం స్థానిక పార్టి కార్యాలయం నుండి బాల్కన్ సుమన్ చిత్రపటాన్ని చెప్పులతో కొడుతు నెహ్రూసెంటర్‌కు చేరుకొని చిత్రపటానికి చెప్పుల దండవేసి తీవ్రంగా ఖండిస్తు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టి అహంకార పోకడలకు ప్రజలు ఎన్నికల్లో సరియైన గుణపాఠం చెప్పారని, సిఎం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలతో ప్రజలు కాంగ్రెస్ పాలనను మెచ్చుకోవడాన్ని బిఆర్ఎస్ పార్టి తట్టుకోలేకనే మతిభ్రమించిన మాటలు మాట్లాడు తున్నా రన్నారు. సమాజంలో ప్రజా స్వామ్య విలువలను కాపాడాలని స్థాయిని మరిచి మాట్లాడటం సరికాదని, చేసిన వాక్యలు వెనక్కి తీసుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా, మండల నాయకులు మండా రాముగౌడ్, జవ్వాజి శ్రీనివాస్, ప్రసాద్, దీకొండరాము, బాదావత్.రవి, కోలాకుమార్‌గౌడ్, తోడేటి శ్రీనివాస్, ఐలయ్య, నల్లపాటి మురళి, రమణ, అవునూరి సుందర్ అఫ్జల్, నరసింహ రావు, తదితరులున్నారు.

## ఈనెల 16న గ్రామీణ భారత్ బంద్

భూపాలపల్లి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న దేశ వ్యాప్త సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంను చేపట్టినట్లు తెలంగాణ పబ్లిక్ ప్రవేట్ రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆకుదారి రమేష్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రంను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంను ఈనెల 16న చేపట్టడం జరిగిందన్నారు. ఈ బంద్‌లో అన్ని వర్గాల ప్రజల మద్దతు పలికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడప శేఖర్, సుబాన్, సాంబయ్య, అబ్బాస్, రవికుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్

ప్రభాతవార్త-బాలసముద్రం:



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్‌ళ పోలీస్ కమీషనర్ సైబర్ క్రైమ్ ఏసీపీ అన్నారు. బుదవారం మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌బహదూర్ కళాశాలలో నిర్వహించిన ఐబర్ జాగ్రోక్తదివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నైరాలు, సైబర్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు- ఈ మెయిల్‌కు వచ్చే మెసేజ్‌ల పట్ల ఎదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డుల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరి నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుండి అర్వాత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్కు చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్‌కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్లు ఎవరికి తెలియకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్‌బి కాలేజి ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## మృతకుటుంబానికి పరామర్శ

పెద్దవంగర,ఫిబ్రవరి7,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ నివాసి దంతాలపల్లి శంకరయ్య ఇటీవల మరణించగా నియోజకవర్గ ఇంచార్జ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గ్రామపార్టీ కాంగ్రెస్ నాయ కులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, జాటోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి భాషబోయిన యాకయ్య, పల్లపు శ్రీనివాస్, ముత్తినేని వెంకన్న, శివరాత్రి సంపత్‌కుమార్, ప్రశాంత్, నాయకులు గద్దల రవి, శ్రీను, వెంకటనర్సు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



మండలంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల వివిధ కారణాల నేపథ్యంలో మృతి చెందిన వారి కుటుంబాలను మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ బుధవారం పరామర్శించారు. మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హేముతండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఇటీవల కంబాలపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ తండాకు వెళ్లిన శంకర్‌నాయక్ మృతుల బంధువులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. ఆ తర్వాత గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన జన్ను రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా శంకర్‌నాయక్ పరామర్శించి రాజు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం చంద్రుగూడెం ప్రాంతంలో విలేకరి సారంగబాబు భార్య భోభారాణి ఇటీవల మృతి చెందగా అక్కడికి కూడా వెళ్లిన శంకర్‌నాయక్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్‌లతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ బాలికల హాస్టల్లో పదవ తరగతి బాలికల ఆత్యహత్యలపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్రి విచారణ ముఖ్యమంత్రి చేపట్టాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం రిజిస్టర్ పోస్ట్ చేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కోడి భవ్యశ్రీ, గాదె వైష్ణవిలు ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ చేపట్టి ఈ ఆత్మహత్యకు బాధ్యులైన వ్యక్తులను చట్టపరంగా శిక్షించడంతో పాటు బాధిత కుటుంబాలకు 10లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసుల గస్తీ పెంచాలని బాలికల పట్ల మహిళల పట్ల సత్ప్రవర్తన కలిగించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేట్టాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రశాంతమైన వాతావరణం రాష్ట్రంలో కల్పించే విధంగా ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖ పంపినట్లు ఆయన తెలిపారు.




## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి

గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతిచెందిన విషాద సంఘటన మండలంలో బుధవారం జరి గింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పుల్లూరు పంచాయితీ బంగ్లాతండాకు చెందిన జాటోత్ మోతిలాల్ దంపతుల కుమారుడు జాటోత్ నితిన్(20) బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు వెళ్ళాలని ఎప్పటిలాగానే స్నానం చేయడానికి బాత్‌రూం వద్ద హీటర్ ఆన్‌చేసే క్రమంలో వైరు కట్‌యి ఉండటం ప్రమాదవశాత్తు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మరణించినట్లు మృతుడి తండ్రి జాటోత్ మోతిలాల్ పిర్యాదులో పెర్కోని ఇచ్చిన పిర్యాదు మేరకు ఏఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పెర్కోన్నారు. కళాశాలకు వెళ్ళి ఉన్నత విద్య పూర్తి చేసి ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరా కావాల్సి న కొడుకు కానరాని లోకానికి పోవడాన్ని తట్టుకోలేక గుండెలు బాదుకుంటు ఏడుస్తున్న తీరు అందరిని కంటనీరు పెట్టించాయి. యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యార్థుల మృతికి బాధ్యులును కఠినంగా శిక్షించాలి

గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:



భువనగిరి ఎస్సి వసతి గృహంలో శని వారం విద్యార్థులు వైష్ణవి, భవ్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గత15రోజుల క్రితం వసతిగృహం వంటగది కేంద్రంగా జరిగిన అసాంఘిక కార్యక లాపాలను విద్యార్థిని భవ్య ప్రశ్నించడంపై ఉద్దేశ్యపూర్వకంగానే హత్యచేసినట్లు ఆత్మ హత్య కాదని శరీర భాగాలలో పంటిగాట్లు, గాయాలు ఉన్నట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పెర్కోన్నారు. అధికారుల అలసత్వం, ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని, బాధ్యులను కఠిన శిక్షించి భవిష్యత్‌లో ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాని డిమాండ్ చేశారు. బాధిత కుటుం బాలకు 50లక్షల ఎక్సిగ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని కోరారు.

## మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:




రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేప ట్టాలని సీతంపేట ఎంపి టిసి, బిజెపి జిల్లా నాయ కురాలు గుండెబోయిన నాగమణి సూచించారు. మండల పరిధి సీతంపేట గ్రామ పంచాయితీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆమే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా పెద్దచెరువు కింద పంటపోలాలకు నీరు అందించే కాలువలకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తీగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కస్నాతండా గ్రామంలో వీధిలైట్లు లేక చీకటిలో గ్రామస్తులు సతమతమవుతున్నారని వెంటనే వీదిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి వంశీకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అభిలాష్, ఫీల్డ్‌అసిస్టెంట్ కబ్బాకుల సైదమ్మ, ఏఎన్ఎం అనసూర్య, ఆరోగ్య కార్య కర్తలు, అంగన్‌వాడి సిబ్బంది, పంచా యితీ సిబ్బంది, గ్రామపెద్దలు గోదాల వెంకటరెడ్డి, పరు చూరి ప్రభాకర్, గండు బిక్షపతి, మాళోత్ భిక్షం, కెవి బాబు, తదితరులున్నారు.

## కూలీలను మొబలైజ్ చేసి 100శాతం పనులు చేపించాలి

**-మొక్కలు 100శాతం బతికేలా వాచర్‌లను నియమించుకోవాలి**

**-నర్సరీలలో ప్రతిరోజు మొక్కలకు నీరందించాలి**

**-ఉపాధి సమీక్షలో ఎంపిపి సమ్మయ్య, యంపిడిఓ శంకర్ నాయక్**

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రతిరోజు గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి కూలీలను మొబలైజ్ చేసుకొని 100శాతం పనులు చేయించాలని ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యంపిడిఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి లేబర్ మొబలైజేషన్ చేస్తూ పనులు జరిగే విధంగా, మొక్కలు 100శాతం బతికే విధంగా వాచర్‌లను నియమించి వాటరింగ్ చేయాలని అన్నారు. అలాగే నర్స రీలలో మొక్కలకు ప్రతిరోజు నీరు వాచర్లతో పిచికారి చేయించే విధంగా చూడాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఏపిఓ నేరడ వెంకన్న, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ప్రత్యేక పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీలు

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన శానిటేషన్ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కాటారం, ధన్‌వాడ, గంగారం గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీలను నిర్వహించారు. బుధవారం నుండి ఈనెల 14వరకు శానిటేషన్ కార్యక్రమాలలో భాగంగా పంచాయతీ కార్యదర్శులతో కలిసి గంగారం, ధన్వాడ, కాటారం, శంకరాంపల్లి, రేగులగూడెం గ్రామ పంచాయతీల యందు పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రత్యేక పారిశుద్ధ్య పనులపై ప్రత్యేకాధికారులు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పాదయాత్ర నిర్వహిస్తూ అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ప్రభుత్వం ఇన్సి ట్యూషన్ నందు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మొక్కలను తొలగించుటకు పారిశుద్ధ్య సిబ్బందితో చేపించారు. నర్స రీలలో మొక్కల పెంపకం గురించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించారు. ఈకార్యక్రమాలలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, ప్రత్యేకాధికారులు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు, డి.సంజీవరావు, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, ఈర్నాల ఉమాదేవి, క్రిష్ణవేణీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రెస్ కాలనీకి సీసీ రోడ్డు మంజూరు

**-రూ.10లక్షల నిధులు కేటాయింపు**

**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు..ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రెస్ కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులను మంజూరు చేశారు. ప్రెస్ కాలనీకి సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని గత సర్వసభ్య సమావేశంలో పాత్రికేయులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ తిరుపతిని ఎస్టిమేషన్ కోసం ఆదేశించారు. అదే తడవుగా రూ.10లక్షల నిధులను సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మూడవరోజు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాసనకు శ్రీకారం చుట్టి మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం పూర్తి చేశారు. దీంతో ఎమ్మెల్యేకు పాత్రికేయులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇదే క్రమంలో పక్కా గృహలు మంజూరు చేయాలని పాత్రికేయులు ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఎస్ఈ రషీద్ షేక్, ఈఈ దిలీప్ కుమార్, డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ తిరుపతి, జిల్లా, మండల నాయకులు మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, లక్ష్మయ్య, కుమార్, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల మంజూరుతో గ్రామాలకు మహర్దశ

**-రూ.2.05కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

గ్రామాలలో మౌలిక వసతులను కల్పించి, గ్రామ స్వరాజ్య స్థాపన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టి రూ.2.05 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో రూ.25లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. దూత్‌పల్లిలో రూ.5లక్షల సీసీ రోడ్డు, ఒడితలలో రూ.5లక్షలు, ముచినిపర్తిలో రూ.5లక్షలు, కుమ్మరిపల్లి, వరికోల్ పల్లిలలో రూ.10లక్షలు, చిట్యాలలో రూ.20లక్షలు, కొత్తపేటలో వేర్వేరుగా రూ.60లక్షలు, జడల్‌పేటలో రూ.10లక్షల, చిట్యాలలో రూ.10లక్షల, పాసిగడ్డ తండాలో రూ.10లక్షల, చల్లగరిగలో రూ.20లక్షల, చింతకుంట రామయ్యపల్లిలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యా క్రమంలో తాసీల్దార్ సుమన్, ఎస్ఈ రషీద్ షేక్, ఈఈ దిలీప్ కుమార్, డిఈ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు కామెడీ రత్నాకర్ రెడ్డి, మధువంశీ కృష్ణ, గజ్జి రవి, భద్రయ్య, పాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య, జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, కుమార్, భీమ్‌రావు, మార్క ండేయ, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర కరుణాకర్, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్, గుమ్మడి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## విద్యార్థినీల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**-నిందితులను కఠినంగా శిక్షించాలి**

**-ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్**

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

భువనగిరి సంక్షేమ హాస్టల్‌లో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినీల మృతిపై సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఘటన జరిగి నేటికి నాలుగు రోజులు గడుస్తున్న విద్యార్థినీల మృతికి కారణాలు తెలుసుకోకపోవడం విచారక౦రమన్నారు. సామాజిక మాధ్యమాలపై వస్తున్న విషయాలపై విద్యార్థినీల సూసైడ్ నోట్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. భద్రత వైఫల్యం వలనే దారుణ ఘటన జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ బాలికల ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, నింది తులను కఠినంగా శిక్షించాలని, బాలికల ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచా రణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని, బాలికల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కిరణ్ డిమాండ్ చేశారు.



## బాల్క సుమన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎస్సీ రాష్ట్ర స్థాయి నాయకుడు దబ్బేట రమేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్యలు మాట్లాడారు. గత ప్రభుత్వంలో దొరల మోచేతి నీళ్లు తాగి ప్రజలను మోసం చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే పిఎం రేవంత్‌రెడ్డికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకుడు బొట్ల రవి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నేరేళ్ల సమ్మయ్య, ఎంపిటీసీ దబ్బేట అనిల్, ఓబిసి మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, కొత్తపేట మాజీ సర్పంచ్ గజ్జి రవి, గుర్రపు అశోక్ తదితరులు ఉన్నారు.



## కాటారం సిఐగా నాగార్జున రావు..

**-మహదేవపూర్ సిఐగా బోనాల రాజేశ్వర్ రావు**

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కాటారం సిఐగా ఇది వరకు విధులు నిర్వర్తించిన పొన్నమనేని రంజిత్ రావు బదిలీ అయ్యారు. కాటారం సిఐగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ నుండి ఈ.నాగార్జున రావు బదిలీపై రానున్నారు. అదేవిధంగా మహదేవపూర్ సిఐగా బోనాల రాజేశ్వర్ రావు భూపాలపల్లి డిఆర్‌బి నుండి బదిలిపై రానున్నారు. ఈమేరకు పోలీసు ఉన్నతాధికారులు బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. ఇంతకాలం పని చేసిన రంజిత్ రావు కాటారం సర్కిల్ ప్రాంతంలో అనేక సేవలందించారు. ఇటీవలే కఠిన సేవా పథకాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో సిబ్బందితో పాటు ప్రజల మన్ననలు చురగొన్నారు.

# మేడారం జాతకు ఆరువేల ప్రత్యేక బస్సులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారానికి భక్తుల సౌకర్యార్థం టిఎస్ఆర్టీసి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నది భక్తులను తరలించేందుకు ఆరువేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు మంగళవారం ప్రకటించారు. మేడారం జాతర 21 నుంచి 24 వరకు జరుగనుండగా భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా టిఎస్ఆర్టీసి ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను ఉన్నతాధికారులతో కలిసి సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పరిశీలించినట్లు ఆ సంస్థ ఎండి సజ్జనర్ తెలిపారు. 16న మేడారంలో టిఎస్ఆర్టీసి బేస్ క్యాంప్‌ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరలో దాదాపు 14వేల మంది ఆర్టీసి సిబ్బంది విధులు నిర్వహిస్తారని చెప్పారు. 30లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు



చేస్తామని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ ఖమ్మం, అదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఆయా జిల్లాల భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు.

## అగ్రంపహాడ్ జాతరకు సిపిని ఆహ్వానించిన పూజారులు

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఈ నెల 21వ తేదీనుండి 24వ తేదీ దరకు ఆత్మకూర్ మండలం అగ్రంపాడులో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతరకు విచ్చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆలయ పూజారులు,అధికారులు ఆహ్వాన పత్రిక అందించి జాతరకు సంబంధించిన పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ మరియు ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ వాళ్లని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు.పోలీస్ కమిషనర్‌ను ఆహ్వానించిన వారిలో ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ రవిరాజ్, ఆలయ అధికారి శేషగిరి, పూజారులు సాంబశివ రావు, వెంకన్న, సారంగపాణి, భాస్కర్, విశ్వనాథ్, స్థానిక నాయకులు రమేష్, స్వామి పాల్గొన్నారు.



## గిరివికాసం పథకం అమలుకు ప్రత్యేక చర్యలు

**- జిల్లాకు రూ.1.88కోట్ల నిధులు మంజూరు**

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):

జిల్లాలో గిరివికాసం పథకం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరివికాస పథకం అమలుపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరివికాస పథకం అమలులో భాగంగా గిరిజన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాగునటి వసతి లేని ఐదు ఎకరాలు కలిగిన గిరిజన రైతులకు ప్రభుత్వం బోరుబావులు, విద్యుత్ మీటర్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకం ద్వారా 85మంది రైతులకు బోరుబావులు, విద్యుత్ మోటార్లు మంజూరు చేయడం జరిగిందని, గిరిజన ప్రాంతాల రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ మంది రైతులు లబ్ధిపొందేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఇందులో రూ.1.88కోట్ల నిధులు మంజూరు కాగా, మొత్తం 534ఎకరాల్లో గిరివికాస పథకం అమలుకు శ్రీకారం



చట్టామని, 216మంది లబ్ధిదారులకు ఒక కోటి 32లక్షల రూపాయలు ఖర్చుచేసి రైతుల పొలాలకు బోర్లు వేయించడం, బోర్లు తవ్వించడం చేశామన్నారు. మిగిలిన 30లక్షల నిధులతో బోర్లు ఉన్న రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తు గిరిజన రైతులకు ప్రయోజనం చేకూ ర్చడం జరుగుతుందని, మొక్కలు, స్టంప్‌లు, బండరాళ్లు మొదలైన వాటిని తొలగించడం ద్వారా బంజరు భూములను సాగుభూములుగా మార్చా లన్నారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ అర్పణ, డీఆర్‌డీవో పీడీ సంపత్‌రావు, ట్రాన్స్‌కో ఎస్సీ మధుసూదన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, ఎఫ్ఆర్ఓ రవికిరణ్, గ్రౌండ్ వాటర్ హైడ్రాలజిస్ట్ రవి డీఆర్‌డీఏ టెక్నికల్ విభాగం అధికారి సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):

వరంగల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పై ఈనెల 9న అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం సాంప్రదాయ, అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారుచేసే వారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యం, వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ మరింత అభివృద్ధి చేయుటకై వారికి వృత్తిపట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సదస్సులో వివిధ సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొననున్నారని, కమ్మరులు, స్వర్ణకారులు,కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై ఉన్న సాంప్రదాయ చేతివృత్తుల వారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






## ప్రైవేటు ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):

జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కొరకు బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్



పి.ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా రిజిస్ట్రేషన్ కొరకు ప్రతిపాదనలు సమర్పించుకున్న ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పరీక్షల నియంత్రణ అధికారిగా ఆచార్య నరసింహాచారి బాధ్యతలు స్వీకరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):

కేయూ నూతన పరీక్షల నియంత్రణ అధికారిగా కామర్స్ విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.నరసింహాచారి ప్రస్తుత పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి నుంచి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య పి.మల్లారెడ్డి రిజిస్ట్రార్ కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ఎస్.నరసింహాచారిని అభినందించారు.

**- పరీక్షల నియంత్రణ అధికారి నరసింహాచారికి శుభాకాంక్షలు..:**



కేయూ నూతన కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఎస్. నరసింహాచారికి తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం శాఖాధిపతి డాక్టర్ చిర్రరాజు, కేయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కర్రె సదాశివ్, డాక్టర్ గజ్జల మల్లేష్, డాక్టర్‌సుధాకర్, వెంకన్న తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్‌కు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):

కేయూలో 25సంవత్సరాల నుంచి పనిచేస్తున్న డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్ యూనివర్సిటీ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియామకమై బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులకు ఉన్నత పదవులు ఇస్తున్న వైస్ ఛాన్సలర్ ప్రొ.టి.రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, దామెర భిక్షపతి, కె.మధుకర్‌రావు, చీకటి శ్రీనివాస్, జెత్య, భాస్కర్ కుమార్, రవిందర్, కిరణ్ పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు

**మృతుల ఒక్కొక్క కుటుంబానికి రూ. 25 వేలు**

**బాధితు లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్**



*ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆదేశం మేరకు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రేస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నలు, ములుగు జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే రోజు జెండావిష్కరణ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయ్‌ల కుటుంబాల సభ్యులను బుధవారం పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రోజు వారీ కూలీ చేసుకొని జీవించే నిరుపేద కుటుంబాలకు చెందిన ఇరువురు యువకులు మృతి చెందడంతో రవిచందర్, వెంకన్నలు ఒక్కొక్క కుటుంబానికి రూ. 25 వేలు చొప్పున మొత్తం రూ. 50 వేలు అందించి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా బానోతు రవిచందర్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే రోజున ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతి చెందడం మనసును కలచివేసిందని ఆయన ఆవేదన చెందారు. బాధిత కుటుంబాలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని, మంత్రి సీతక్క సహకారంతో ప్రభుత్వం నుండి రూ. 5 లక్షలు తక్షణ సహాయం ప్రకటించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, ములుగు ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రేస్ అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, నాయకులు కుక్కల నాగరాజు, బండి మధు, రెసోజు అభినయ్ చారి, ఎల్లావుల అశోక్, ఇమ్మడి రాజు, ఓరుగంటి అనిల్, బోడ రఘు, కుత్‌బొద్దిన్, రాజేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప హుండీ ఆదాయం రూ.7,33,433లు

*వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :*



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు బుధవారం దేవస్థానం మంటపంలో జరిగింది. హుండీ ఆదాయం మొత్తం రూ. 7,33,433 లు వచ్చింది. ఇదులో నోట్‌ల ద్వారా రూ. 7,00,970 లు రాగా, నాణేముల ద్వారా 32,433 లు వచ్చాయి. ఈ హుండీ లెక్కింపులో తహసీల్దార్ శివకుమార్, ఏఎస్ఐ కిష్టయ్య, దేవాదాయ పరిశీలకులు డి. అనిల్ కుమార్, కార్యనిర్వహణ అధికారి బిల్ల శ్రీనివాస్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**గ్రామ స్పెషలాఫీసర్ యాలాల కిశోర్ కుమార్**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఈ నెల 7 నుండి 14 వ తేదీ వరకు చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులు మండలంలోని లక్ష్మీదేవిపేటలో బుధవారం ప్రారంభించారు. ఈ పనులను గ్రామ స్పెషలాఫీసర్ కిశోర్ కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. గ్రామపంచాయతీ పరిధిలోని రాజేశ్వర్ రావుపల్లె గ్రామంలో రోడ్లను శుభ్రంగా ఊడ్చడం, రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ కిశోర్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సర్పంచుల పదవీ కాలం ముగిసినందున ప్రభుత్వం స్పెషలాఫీసర్లను నియమించిందని తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉంటే రోగాలు దరిచేరవని ఆయన తెలిపారు.



**విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి...**

లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజేశ్వర్‌రావు పల్లె సర్వేపల్లి రాధాక్రిష్ణ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు స్పెషలాఫీసర్‌కు విన్నవించారు. ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి స్పందించిన స్పెషలాఫీసర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

*ఏటూర్‌నాగారం, పిబ్రవరి 07, ప్రభాతవార్త:*



సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరశిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు బాల్క సుమన్ దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి ఊరేగిస్తూ నిరసన తెలిపి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బాల్క సుమన్‌కు లేదన్నారు. అధికారం కోల్పోయాననే బాధతో బాల్క సుమన్ మతి భ్రమించి సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని వెంటనే పోలీసులు బాల్క సుమన్‌ను అరెస్టు చేసి చట్ట రిత్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ ఖాన్, జిల్లా ఉపాద్యక్షులు ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

*ఏటూర్‌నాగారం, పిబ్రవరి 07, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రిబవరి 7 నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యమ్రాన్ని చేపట్టగా అందులో భాగంగా బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ ప్రత్యేక పరిపాలనాధికారి టివి. దామోదర స్వామి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించి అందులో భాగంగా మెయిన్ రోడ్లపై ఉన్న చెత్తను శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా టివి. దామోదర స్వామి మాట్లాడుతూ పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామంలోని మురికి కాలువలు మరియు రోడ్లను ప్రతి రోజు శుభ్ర పరుస్తారని, ప్రభుత్వ కార్యాలయాల్లోని చెత్తను శుభ్రపరచడం, లోతట్లు ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా చూడటం, ఖాళీ స్థలాల్లో చెత్త మరియు పిచ్చి మొక్కలు తొలగించడం, నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయడం మరియు దోమల మందు పిచికారి చేయడం, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి గృహ సముదాయాల్లో నీటి నిల్వలు లేకుండా చేయడం, ప్రతి ఇంట్లో ఇంకుడు





గుంతలు ఏర్పాటు చేయడం, మరియు మొక్కలు నాటి సంరసంక్షించేందుకు ప్రోత్సహించడం, గ్రామంలో ఉపయోగం లేని బోరు బావులను పూడ్చి వేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత ప్రచారం చేసి 100 శాతం అమలయ్యే విధంగా తగు చర్యలు చేపట్టడం మరియు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఉపయోగ స్థలాలు, దేవాయాలు, ప్రార్ధన స్థలాలు, జాతర సమయంనందు ప్లాస్టిక్ వాడకుండా పూర్తిగా నిషేదించేలా చర్యలు చేపట్టడం, 15 తేదీన గ్రామ సభ ఏర్పాటు చేసి మద్యపానం, మత్తు పదార్ధాలు, గుట్కాలు సేవించకుండా మరియు సమాజంలో సాంఘీక దురాచారాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, రవీంధర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టూరిజం మేనేజ్మెంట్ విభాగంలో సంజీవకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*



కేయూ టూరిజం మేనేజ్మెంట్ పరిశోధకుడు బొల్లారం సంజీవకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సంజీవ్ "ఇంపాక్ట్ ఆఫ్ టూరిజం ఆన్ సోషియా-ఎకనామిక్ డెవలప్మెంట్ ఇన్ ఇండియా- ఎ స్టడీ ఆఫ్ నార్త్ తెలంగాణ" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచాంర్యులు ఆచార్య టి.ద యాకర్‌రావు పర్యఎేక్షణలో పూర్తిచేశారు. మల్లక్క పేట గ్రామం, పరకాల మండలం హన్మకొండ జిల్లాకు చెందిన డా. బొల్లారం సంజీవను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి

**నర్సంపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16వ గ్రామీణ బంద్ సమ్మెను దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం కార్మిక సంఘా ఐక్య కార్యాచరణ పిలుపులో భాగంగా ఈ సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో గద్దెదించాలని తెలంగాన వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదరిశ భూక్య సమ్మయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం నర్సంపేట మండలం ఇటుకలపల్లి గ్రామంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నదని 10 సంత్సరాల కాలంలో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజల భాగస్వామ్యంతో నిర్మించుకున్న వ్యవస్థలను ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్రమోడీ ప్రభుత్వం నాశనం చేసింది ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల జరుగుతునన 16 సమ్మెను విజయవంతం చేఆయలని



ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు బాస్కె మొగిలి, పెండ్యాల సారయ్య,సారంగం, దేసిన రాములు, రైతు సంఘం నాయకులు ఎస్కే అన్వర్, చిలక సారంగం, జన్ను సారంగం, జన్ను మల్లేష్, సాంబయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను చిన్న వయసులోనే వివాహమాడి ఎన్నో కష్టనష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించిందని వారు గుర్తు చేశారు.అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగిన ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ ఆయనకు భాగస్వామిగా ఉంటూ అన్ని కష్టాలు ఓర్చి ఆ మహానుభావుని వెంట చివరి వరకు అతి సాధారణ జీవితం గడిపిన గొప్ప వ్యక్తి రమాబాయ్ అంబేద్కర్ అని వారు గుర్తు చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ సమన్యాయం సమానత్వం కోసం పోరాడే



సమయంలో ఆయనకు అండగా నిలిచిన ఆదర్శ మహిళ త్యాగానికి ప్రతిరూపం రమాబాయ్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.నేటి మహళలు ఆ మహానుభావురాలి జీవిత శైలిని ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మహేందర్, కార్తీక్, వినయ్ కుమార్, స్వామి, రవి, అనిల్, ప్రమోద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించండి పంచాయతీ సిబ్బందికి సహకరించండి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించడంతో పాటు వ్యర్థ పదార్థాలను పంచాయతీ సిబ్బంది సూచించిన చోట వేసి గ్రామస్తులు సిబ్బందికి సహకరించాలని మండలంలోని రేలకుంట గ్రామ ప్రత్యేకాధికారి డా.శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుదవారం రేలకుంట గ్రామంలో మురుగునీరు రోడ్డుపైకి పంపించే వారితో పాటు రోడ్ల పక్కనే ఆక్రమించుకునే విధంగా వస్తువులను పడవేసిన వ్యక్తులకు చికెన్ సెంటర్ యజమానులకు వారం రోజుల్లో తొలగించాలని పేర్కొంటూ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్న పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు సహకరించడంతో పాటు మురికి నీరు నిల్వఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని కోరారు. చికెన్ సెంటర్‌కు సంబంధించిన వ్యర్థ పదార్థాలు ఊరు చివర డంపింగ్ యార్డులో వేయాలి తప్ప విచ్చలవిడిగా రోడ్లపైకి విసరకూడదని ఆయన సూచించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పాల్పడిన వ్యక్తులపై సంబంధిత శాఖ



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోక తప్పదన్నారు. పరిశుభ్రంతో కూడిన గ్రామాభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సరస్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రామాబాయ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నర్సంపేట,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**


ఏబిఎస్ఎఫ్ ఎంఎస్ఎఫ్, ఏఎస్‌యు ఆధ్వర్యంలో రమాబాయ్ అంబేద్కర్ 124వ జయంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు పీజీ ఘనంగా నిర్వహించారు.డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, డాక్టర్ నవీన్, బోట్ల నరేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బిఆర్ అంబేద్కర్ సతీమణి అమ్మ రామాబాయ్ అంబేద్కర్ చిన్న వయసులో అంబేద్కర్‌ని వివాహం చేసుకొని ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించింది అంబేద్కర్ ఎంత ఎత్తుకుఎదిగిన ఉన్నతి భాగంలో కాలేకపోయింది.జివరి వరకు కష్టాల కడలితో అత్తి సాధారణ జీవితం గడిపిన గొప్ప వ్యక్తి రమాబాయ్ అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ న్యాయం సమానత్వం కోసం పోరాడేటప్పుడు అంబేద్కర్‌కు అండగా నిలిచినా ఆదర్శ మహిళ త్యాగానికి ప్రతిరూపం రామాబాయ్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కావ్య, సునీత, రజన, ఎండీ ఫర్జన, అనిత, భాగ్యలక్ష్మి, రజియా,



ప్రసాద్, రఘు, శ్రీధర్, రవీందర్, వినయ్ కుమార్, ప్రమోద్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి

**పెన్‌పహాడ్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పెరిక రవీందర్‌ను బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ఎంపిటిసి కొండేటి పవన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిబబ్ల్యూజెఫ్ నాయకులు

**పెన్‌పహాడ్,7ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



పెన్‌పహాడ్ మండల ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లయ్య తండ్రి చలిగంటి రామయ్య గత నెల 31న అనారోగ్యంతో మృతి చెందగా, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి జానయ్య బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఆయనను పరామర్శించి ,మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామయ్య లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చలిగంటి పిచ్చమ్మ, చలిగంటి స్వప్న,అరవింద్, శైలజ, కవి శ్రీలేఖ, సైదులు, కవి రితిక, కీర్తన్ కుమార్, యూనికె,ఉన్నారు.

# కొలనుపాకలో పారిశుద్ధ్య వారోత్సవాలు

**ఆలేరు, ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రం కొలనుపాక మేజర్, శర్బనాపురం, రాఘవపురం పలు గ్రామపంచాయతీలలో పరిధిలో పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా బుధవారం పలు వార్డులలో మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు జ్ఞాన ప్రకాష్, ప్రణయ్, పంచాయతీరాజ్ సెక్రటరీలు, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి, ప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్‌మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**మహబూబాబాద్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త**

గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ కోరారు. బుధవారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సేవాలాల్ నాయకులతో కలసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని తన స్వగృ హంలో వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ముఖ్య మంత్రి ఇట్టి విషయంపై సాను కూలంగా స్పందించి ఇట్టి విషయంపై అసెంబ్లీలో అరగంటపాటు సమయాన్ని కేటాయించి సభ్యులతో చర్చించి వారి అంగీకారంతో పార్లమెంట్‌కు పంపించి అనుమతి లభించేలా సహకారం అందిస్తానని హామి ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర అధికారులు

## -మిషన్‌భగీరథపై అవగాహన

## -అంగన్‌వాడి కేంద్రాల సందర్శన

**దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి అమలవుతున్న తీరుతెన్నులను సెంట్రల్ సెక్రటరియెట్ అధికారులు దుగ్గొండి మండలంలో జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో సౌమితమిత్ర ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను బుదవారం పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో 15మంది సెంట్రల్ సెక్రటరేట్ సర్వీస్ అధికారులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన పరిచారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీలు గ్రామాల్లో ఎలా పనులు చేస్తున్నారు. మండల పరిషత్



కార్యాలయం గురించి వివరించారు. గ్రామ పరిపాలన గురించి వివరించారు. రైతుల పంటలు రైతుబందు బీమా రైతు వేదికలను వివరించారు. రెవిన్యూ కార్యాలయంలో రైతుల భూములను ఎలా నమోదు చేస్తారు సర్వే నెంబర్లు, పట్టాలు, గ్రామాల్లో రేషన్ షాపులను వివరించారు. మల్లంపల్లి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం ఎలా తయారు చేస్తున్నారో విద్యార్థుల తరగతుల గదులకు వెళ్లి ఎలా చదువుతున్నారో అడిగారు. అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి చిన్నపిల్లలకు ఏమి పెడుతున్నారు బాలమృతం వివరించారు. చిన్నపిల్లలను వేటింగ్ మిషన్ పరిశీలించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో పల్లె ప్రకృతి వనంను సందర్శించి ఎన్ని మొక్కలు నాటారో వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బృందం ముఖేష్ కుమార్, విక్టరి, బప్పారి, విషాల్, గౌరవ్, రామ్‌సింగ్ మినా, రంజిత్‌కుమారస్వా, సౌమిత అక్షిత్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఏవో దయాకర్, డాక్టర్లు రామ్మెహన్, పృద్విరాజ్, ఏపిఎం రాజ్‌కుమార్, పిఆర్‌ఎఇ వెంకటేశ్వర్లు, ఏపివో శ్రీనివాస్, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు శ్రీదేవి, జయరాణి, నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మోర్తాల రాజు, హెచ్‌ఈవో సాంబయ్య, ఈసి రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఫోర్‌ట్వంటీ హామీలు అమలుచేయాలి..!

**మొదటి పేజి తరువాయి :**

కేసీఆర్‌ది అన్నారు. ఈ ప్రాంతంను సస్య శ్యామలం చేసిన ఘనత బీఆర్‌ఎస్‌పార్టీదన్నారు. డిసెంబరు 9న ప్రమాణం చేస్తా రెండులక్షలు రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి అన్నాడని, వృద్ధుల పెన్షన్ డిసెంబర్ రాగానే నాలుగువేలు ఇస్తాం అన్నారని, ఇంకా రెండువేలు కూడా ఇవ్వలేదని, జనవరి మధ్యలో ఒక నెల ఎగుర కొట్టేసారని అన్ని వారికి బట్టభాజీ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. రైతుబంధు పైసలు ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ పదివేలు ఇస్తా మంటే మేము పదిహేను వేలు అన్నాడని కానీ ఇప్పుడు అవిలేవు ఇవిలేవన్నారు. రేవంత్‌రెడ్డికి వ్యంగ్యంగా మాట్లాడవచ్చు కానీ వ్యవ హారం నడపడం రావడంలేదని, ఆయన భాషా సంస్కార హీనంగా ఉంద న్నారు. రోజుకు 14గంటల కరెంటు కూడా ఇవ్వడంలేదని ఈవిష యమై రైతులు గ్రామాల్లో చర్చపెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 500బోనస్ ఇచ్చి వడ్లు కొనకుంటే రైతులు మీకు బుద్ధిచెబు తారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభు త్వంలో 74వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని, 96లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంకు పెంచామన్నారు. ఇంకో ఐదారు నెలల్లో బీఆర్‌ఎస్ పార్టీ వారు ఎక్కడున్నారని వెతికి మీకు ఓట్లు వేస్తారన్నారు. కాంగ్రెస్‌పార్టీ 17సీట్లు గెలవాలంటా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావా లంటా మన గ్యారంటీలు అమలు అవు తాయి అంట, రాహుల్ గాంధీ గెలిచేది లేదు... ఆరు గ్యారం టీలు అమలు అయ్యేది లేదని ఎద్దేవా చేశారు. గల్లీలో ఢిల్లీలో మన తెలంగాణ కోసం కష్టపడే వారు ఉండాలి అంటే ఢిల్లీలో మన వాడిని గెలిపించా లన్నారు. తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినా వారికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుంద న్నారు. కాళేశ్వరంమీద అసత్య ప్రచారం చేస్తున్నా రన్నారు. ముందుగా వారు ఐదేళ్లపాలనలో ఇచ్చిన 420హామీలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ గులాబీ జెండావైపు మొగ్గుచూపుతారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ మన ప్రభుత్వం పోయిందని కార్యకర్తలు నిరుత్సా హ పడవద్దని, అందరు కష్టపడి జనగామలో పార్టీని, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలి పించారని, రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒక తీరు ఉందన్నారు. నా నియోజకవర్గంలో చెప్పుడు మాటలు, వదంతులతో ఓటమి పాలయ్యానని, ఏడుసార్లు గెలిచానని, ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. అన్ని గొప్ప కార్యక్రమాలు చేసిన ఎన్‌టీ రామారావునే అప్పుడు ఓడించారని తెలిపారు. రాబోయే రోజుల్లో మన కేసీఆర్ తీసుకవచ్చిన స్కీములు అన్ని దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. ఒక సంవత్స రం ఆగండి వారికి వారే తగాదాలు పెట్టుకుంటారని, మనం దించేయాల్సి న అవసరం ఉండదన్నారు. తెలంగాణకు అన్యాయం చేసినా కేసీఆర్ ఊరుకోరన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా నేను ఒకవైపు, కడియం శ్రీహరి, పల్లా మరోవైపు ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. జిల్లా, మండల, గ్రామ కమిటీలలో లోపాలను పూర్తిగా సమీక్ష చేసుకొని కొత్త కమిటీలు వేసుకోవడానికి అధిష్టానం సిద్దంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్‌వారు ఒకరినొకరు కొట్టుకొని వారివల్ల ప్రభుత్వం పోయి ఎన్నికలు వస్తే ఎగిరేది కేసీఆర్ గులాబీ జెండా నే అని కార్యకర్తలు గుర్తుపెట్టుకోవాలన్నారు. అందుకోసం ఎవరైనా పక్కచూపులు చూస్తే ఆగమవుతామని సూచించారు. అందుకే పార్టీకి విధేయతతో ఉండాలన్నారు. ఈనెల 13న నల్గొండలో కేసీఆర్‌చేసే మీటింగ్‌కు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కర్నాటకలో కూడా కాంగ్రెస్ ప్రబుత్వం ఉంది కాబట్టి మన హక్కులకోసం కేవలం బీఆర్‌ఎస్‌పార్టీ మాత్రమే పోరాటం చేస్తుందన్నారు. యాభై రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ గ్రాఫ్ పడిపోతుందని, అందికూడా కాంగ్రెస్ వారికి తెలుసన్నారు. ఇది తెలిసి హామీలను అమలు చేయలేని పరిస్థితిచూసి



బీఆర్‌ఎస్‌పైన దాడిచేయడాని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక వారి భాషా యాస మార్చుకోవాలని, కానీ అతడు ఇంకా పీసీసీ ప్రెసిడెంట్ అనుకుంటున్నాడని ఎద్దేవాచేశారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్‌పార్టీదే అధికారం అని ఎవరూ అధైర్య పడవద్దన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తనను ఆశీర్వదించి పంపిస్తే ప్రతీ ఒక్కరు ఏకగ్రీవంగా నన్ను ఆహ్వానించి నా గెలుపులో పూర్తి సహకారం అందించారని, ఒక్కరు కూడా వేరే పార్టీలోకి పోలేదని తనకు ఎనిమిది మండలాల్లో భారీ మెజార్టీ ఇచ్చార న్నారు. ఇచ్చిన హామీలను పార్లమెంట్ ఎన్నికల తరువాత ప్రభుత్వంతో కొట్లాడి తీసుక వస్తానన్నారు. హరీష్ అన్నమాట ప్రకారం ప్రభుత్వం నుంచి వచ్చే జీతాన్ని నియోజ కవర్గ అభివృద్ధికోసం ఖర్చుచేస్తానని, ఒక్క రూపాయి కూడా నా కుటుంబానికి వాడుకోను అన్నారు. నియోజకవర్గంలో మొత్తం ముగ్గురు పీఏలను పెట్టానని వారు ఎప్పుడు అందుబాటులో ఉంటార న్నారు. ఎవరూ డబ్బులు పెట్టాల్సి న పనిలేదని, తనకు ఏ సమస్య వచ్చినా ఒక పెద్దన్న లెక్క హరీష్‌రావు ఉన్నాడన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపుకు అందరు ముందుండా లన్నారు. సమావేశంలో జడ్పీచైర్‌పర్స న్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, జనగామ మున్సిపల్ చైర్‌పర్స న్ పోకల జమున లింగయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, డాక్టర్ కల్నల్ భిక్షపతి, పార్టీ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్ మహ్మద్ సమద్ పార్టీ నియోజకవర్గ ప్రతినిదులు, మండల అధ్యక్ష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రసాంకేతిక రంగాలలో ముందుకెల్లాలి

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త**

నేటి కాలంలో విద్యార్థులు శాస్త్రసాంకేతిక రంగాలలో ముందుకెల్లాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రెనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు సంయుక్త భాగస్వామ్యంతో సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిశీలన విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కాగా ఐలయ్య, నాగరాజు, హరీష్, స్వరూపరాణి, శ్రీవాణి, యాకమ్మ, శ్రీనివాసరావు, మోహన్‌రావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ రాకేష్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డిఆర్‌పి సదయ్య, ఉపాధ్యా యులు చాంప్లా, వెంకటేశ్వర్లు, సునీత, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**మరిపెడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త**



ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమ వుతుందని భూక్యతండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం గ్రామ కార్యదర్శి యామిని ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిపిలో శానిటేషన్ పనులకు సంబందించి అన్ని వివరాలు తెలుపాలని, సదరు పనులు సక్రమంగా నిర్వ హించని పక్షాన చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారిపై పాడి పశువులను కట్టివేయరాదని, అలా కట్టివేస్తే జరిమానా విదించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాలోతు బీకు, తండా వాసులు జర్పుల కిషన్, మాలోతు రామన్న, వెంకట్రాం, సక్రు, భావ్‌సింగ్, ప్రభాకర్, తిరుపతినాయక్, అంగన్వాడిలు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు...

**టేకుమట్ల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో ప్రజలు, అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ నెల 07 నుండి 15వ తేది వరకు అన్ని గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాలల్లో ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలో కుందనపల్లి గ్రామంలో నిర్వహించిన వారం రోజుల పాటు సాగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. కొద్దిసేపు ప్రజలు అధికారులు, నాయకులతో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలు తప్పక భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న అన్ని రోడ్డు, డ్రేనేజీలను ప్రతీ రోజూ శుభ్రం చేయాలని జీపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అనిత, ఎంపిఓ సురేష్ ప్రభుత్వ అధికారులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి రెజ్లింగ్‌లో విజయకేతనం ఎగురవేయాలి

## -ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రభాతవార్త- హన్మకొండ:
(ప్రతినిధి/సుబేదారి/బాలసముద్రం)

భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకైనా రెజ్లింగ్ క్రీడలో జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్త ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-15, అండర్-20 రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు సోదర స్నేహ భావానికి చిహ్నం అన్నారు. క్రీడాల్లో భాగస్వాములైన యువత అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందన్నారు. బాల్యం నుండే తమకు ఆసక్తి ఉన్న ఏదైన ఒక క్రీడారంగంలో చిన్నారులు శిక్షణ పొందాల న్నారు. క్రీడలతో క్రమశిక్షణ అలవర్చ కుంటూ ఉజ్వల భవిష్యత్ పొందవచ్చు అన్నారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ అడ్హక్ కమిటీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఈ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పించ డమే కాకుండా ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలు నిర్వ హిస్తున్నా మన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగం ేవేస్తున్న క్రీడ రెజ్లింగ్ అన్నారు. గత ఏడాది కాలంగా ఇబ్బం దులు ఎదుర్కొన్న రెజ్లింగ్ క్రీడాకా రులకు కొత్త రాష్ట్ర కార్యవర్గం ఆధ్వ ర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినంద నీయమ న్నారు. రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి పూర్తిగా సహక రించినట్లు చెప్పారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు ఈ ఛాపింయన్షిప్‌లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ పోటలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈ నెల 11 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నుండి గ్వాలి యర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలను అతిథులు లాంఛనంగా ప్రారంబి .ంచారు. అతిథులను రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్ర మంలో శాట్స్ పరిశీలకులు, డివైఎస్వో జి. అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ వరత రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బి. కైలాసం యాదవ్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు ఎస్. రాజ్‌కుమార్, జైపాల్, షేక్ రియాజ్, కాశీ హుస్సేన్, బి సాయిలు, టి శ్రీనివాస్, రవిలు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రభాతవార్త-సుబేదారి:

అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం హన్మకొండ నయీమ్ నగర్ నాలా మరియు బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. నయీమ్ నగర్ నాలకు రూ. 70.58లక్షల నిధులు మరియు నయీమ్‌నగర్ బ్రిడ్జికి 15కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదయితే చెబుతుందో అది చేసి చూపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఏ రోజు కూడా ప్రజల కష్టాలను పాలుపంచుకోలేదని, అభివృద్ధిపై దృష్టి సారించలేదని అన్నారు. వారికి పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదన్నారు. నాళాలు అక్రమణకు గురి కావడంతో వర్షాకాలంలో వరద భీభత్సంతో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిపోయిందని అన్నారు. దీని వల్ల ప్రజలు ఆర్థికంగా దెబ్బతిని మానసికంగా క్రుంగి పోయారు. పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిన కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా నయీమ్ నగర్ నాలకు బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల హామీలో నాయిని రాజేందర్ నగర ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తెసుకెళ్లి నాలా అభివృద్దికి నయీమ్ నగర్ బ్రిడ్జికి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. నగర అభివృద్ధి తోడ్పడు తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ ఖాన్, కార్పొరేటర్లు, మున్సిపల్ డీఈలు ఏఈలు ప్రజలు పాల్గొన్నారు.

# సికెఎం కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

## రక్షణ రోడ్డు సేఫ్టీ ఫౌండేషన్ డైరెక్టర్ విజయ్‌పాల్ రెడ్డి

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

వరంగల్ నగరం దేశాయిపేటలోని సికెఎం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రక్షణ రోడ్డు సేఫ్టీ ఫౌండేషన్ డైరెక్టర్ విజయ్‌పాల్ రెడ్డి మాట్లాడుతూ రహదారి నాగరికతకు చిహ్నమని, ప్రయాణం ప్రగతికి సంకేతమని సాంకేతిక యువ వారసులైన మనకు ప్రయాణం తప్పని సరి అని కావున ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులను గౌరవిస్తూ వివేచనతో వాహనాలను వినియోగించడం మన కర్తవ్యం అని అన్నారు. జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్డు దాటటడం, బస్సు ఆగినపుడు మాత్రమే ఎక్కడం, దిగడం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్‌గా నీలం సంపత్ హాజరై మాట్లాడారు. రోడ్డు అనేది రకరకాల వాహనాలు వేగంగా సాగిపోయే ఓ ప్రదేశం అలాంటి రోడ్లపై మనం అడ్డదిడ్డంగా వాహనాలు నడిపినా అవి అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. అలాంటి



ప్రవర్తన ఇతరులకే కాక మనకు హాని కలిగి స్తుందని, కాబట్టి రోడ్లపై సురక్షి తంగా ఉండాలంటే రోడ్డుకి ఎపుడు ఎడవ వైపునే ఉండాలని, ఎల్ల పుడు ఫుట్‌పాత్‌పైనే నడ వాలని, ఒకవేళ ఫుట్‌పాత్ లేకపోతే రోడ్డు పక్కన నడవాలని, రోడ్డుపై నడిచేపుడు చదవడం కాని, ఫోనులో సంభాషణలు గాని చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శశిధర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ధర్మయ్య, గంగయ్య, ఉదయ, అనిల్, మోహన్, కుమార్, సుమలత, కెప్టెన్ సతీష్ కుమార్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల పల్లెల్లో మౌలిక సదుపాయాల రూపకల్పనే ప్రభుత్వ లక్ష్యం

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.**

టేకుమట్ల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల పల్లెల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు బుధవారం అన్నారు. ఈ సందర్భంగా రాఘవపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి, ద్వారకపేట, బోర్నపల్లి, వెంకట్రావుపల్లి (బి) ఏంపేడు, వెల్లం పల్లి కుందనపల్లి, బండపల్లి, దుబ్యాల, మంద లోరిపల్లి, రాఘవరెడ్డిపేట, టేకుమట్ల, రామ కృష్ణాపూర్ (టి) అంకుషాపూర్. సుబ్బక్కపల్లి, గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా మంజూరైన రెండు కోట్ల 35 లక్షల రూపాయల విలువ గల పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో గ్రామాలలోని మౌలిక సదు పాయాలైన అంతర్గత సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి ప్రభుత ్వం తన చిత్తశుద్దిని చాటుకుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు) కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, తహ శీల్దార్, మంజుల, ఎంపిడివో పనస అనిత, ఎంపిఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ



మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కోమురయ్య, రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గ్రామాల్లో ప్రజాపాలన

# యాప్ బృందం పర్యటన

మహబూబాబాద్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త

నేటి నుండి జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన యాప్ బృందం పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్‌కార్డు నెంబరు సరిగా ఉండి గ్యాస్ కనెక్షన్ నెంబరు తప్పుగా ఉన్న వారు ప్రజాపాలన యాప్ బృందం వచ్చినప్పుడు వారికి రేషన్‌కార్డు, ఎల్‌పిజి కనెక్షన్ బుక్, గ్యాస్ బుకింగ్ డెలివరి రశీదు, ఎల్‌పిజి వినియోగదారుని నెంబరు క్షేత్రస్థాయి బృందానికి అందజేయాలని వారు సరిచూసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారన్నారు. ప్రజాపాలన బృందానికి ప్రజలు సహకరించాలన్నారు.

## తుదిశ్వాస విడిచే వరకు

# కార్యకర్తలకు అండగా ఉంటా

### సమిష్టిగా ప్రజా సమస్యలపై పోరాడుదాం


పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



కార్యకర్తల సేవలు నా చివరి శ్వాస ఉన్నంత వరకు గుర్తు పెట్టుకుంటానని తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం జీవితాంతం అండగా ఉంటానని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 22వ డివిజన్‌లో బుధవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తనను నమ్ముకున్న తన కార్యకర్తల కోసం జీవితాంతం శ్రమిస్తానని కార్యకర్తలే తన బలం, బలహీనత కూడా అని, కార్యకర్తలకు ఏ చిన్న హాని జరిగినా ఊరుకునేది లేదని హెచ్చ రించారు. వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనది అన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు తన జీవితం మొత్తం రుణపడి ఉంటానని, పార్టీకి కార్యకర్తలే పునాదులని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ కూడా ఓడిపోయామని దిగులు చెందకుండా సమిష్టిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ముందుకు నడవాలని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్య క్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, డివిజన్ ఇంఛార్జి మావు రపు విజయ్ భాస్కర్ రెడ్డి, ముఖ్య నాయకులు, మహిళా నాయ కురాళ్లు, యూత్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనగామ వార్త



# పారదర్శకమైన పాలన కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

### - జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించాలంటే అది కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని, దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వాడు గెలిచినట్లు కాదని తనను నియోజకవర్గ ప్రజలు ఎంతగానో ఆదరించి తనకు మద్దతు తెలిపారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచలోని బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యునిటి హాల్‌లో ఉచిత విద్యుత్ లబ్ధిదారుల సమీక్ష సమావేశంను బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో రెండు గ్యారంటీలు నెరవేర్చి అత్యంత ప్రాధాన్యత గల గృహజ్యోతి 200యూనిట్ల పథకాన్ని యాభైరోజులు దాటకముందే మంఊరు చేసి బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు ఎంతో విలువైనటువంటి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్ల అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి రెండుపర్యాయాలు అధికారం చేపట్టిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజాసంక్షేమ పథకాల విషయంలో ఏనాడు చిత్తశుద్ధిలేదన్నారు. నియోజకవర్గంలో దొంగ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వాడు గెలిచినట్లు కాదని, దొంగ ఓట్లతో గెలిచావని తాను నిరూపిస్తానని కాదని నిరూపించే దమ్ము నీకుందా అని పల్లారాజేశ్వర్‌రెడ్డికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సవాల్ విసిరారు. తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించారని అన్నారు. వంద రోజుల గడవులోనే అత్యంత ప్రాధాన్యత గల పథకాలను పూర్తిచేస్తూ మరో మూడు పథకాలను త్వరలోనే సఫలం చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకునేదిశగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రంలో భీఆర్‌ఎస్‌పార్టీ అనేది ఉండబోదన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజాశ్రేయస్సు పరమావధిగా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకోసం నిరంతరం శ్రమిస్తానని, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సమావేశం అనంతరం ధర్మకంచలోని లబ్ధిదారుల ఇళ్లలోకి అధికారులతో పర్యటించి అధికారులు మంజూరు చేస్తున్న ఉచిత యూనిట్ల పథకాన్ని ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి,, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కంచరాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నర్సింగరావు, వంగాల మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, కౌన్సిలర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



## డీసీసీ బ్యాంకు ప్రారంభం

*తరిగొప్పుల,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో బుధవారం డీసీసీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా



తరిగొప్పులలో నూతనంగా నిర్మించిన డీసీసీ బ్యాంక్‌ను ప్రారంభిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందని, బ్యాంకు సేవలు ఖాతాదారులు రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజ వెంకట్‌రెడినడ, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, పాక్స్ డైరెక్టర్‌లు అర్జుల సుధాకర్‌రెడ్డి, నాగపురి కిషన్, రమేష్, రాజయ్య, డీసీసీబీ సీఈవో ఎండి.వజీర్ సుల్తాన్, జనరల్ మేనేజర్ బి.శ్రీధర్, ఏజీఎం రాజశేఖర్, నోడల్ ధికారి కోటేశ్వర్, బ్రాంచ్ మేనేజర్ గణేష్ బ్యాంక్ సిబ్బంది, పార్టీ మండల అధ్యక్షులు జగనోహ్మన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేత

*బచ్చన్నపేట, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న



300మంది విద్యార్థులకు రూ.70వేల విలువైన అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్‌రెడ్డి సహకారంతో బుధవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇటికాల పల్లిలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో కె.రాము హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి సహకారం జిల్లాలో ని 528 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 35,228మంది విద్యార్థులు ఏదోరకంగా ఇపనపటివరకు వారియొక్కసేవలను పొందారని గుర్తుచేశారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 10జీపీఎ సాధించాలని కోరారు. తనవంతు సహకారం ఇంకా చేయడానికి ముందుంటానన్నారు. కార్యక్రమంలో జీసీడీఓ గౌసియాబేగం, నోడల్ ఆఫీసర్ మూర్తి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, అన్నపూర్ణ ట్రస్టు జిల్లా ఇన్‌చార్జి గొట్టె కనకయ్య, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## గౌడజనహక్కులపోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి

*పాలకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో గౌడ జనహక్కులపోరాట సమితి నూతన క్యాలెండర్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. గౌడ జనహక్కులపోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యెలికట్టె విజయకుమార్ గౌడ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఎర్రబెల్లి దయాకర్‌రావు, యెలికట్టె విజయకుమార్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, మూల వెంకటేశ్వర్లు, చిత్తలూరి నారాయణ, బిక్కి బుచ్చయ్య, గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, తాళ్లపల్లి ఉప్పలయ్య, తాళ్లసోమనారాయణ, పోశాల వెంకన్న, పులిప్రభాకర్, చెరుకు రాములు, ప్రభాకర్, దామోదర్, యాదగిరి, రాములు, పూజారి నారాయణ, కమ్మగాని యాకయ్య పాల్గొన్నారు.




## పారదర్శకంగా ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌లో కొనసాగుతున్న ఈవీఎం యంత్రాల మొదటిదశ తనిఖీ (ఎఫ్‌ఎల్‌సీ) ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య బుధవారం పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎఫ్‌ఎల్‌సీ నిర్వహిస్తున్న ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ శివలింగయ్య అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల మొదటిదశ తనిఖీ ప్రక్రియలో 874 బ్యాలెట్ యూనిట్లు, 584 కంట్రోల్ యూనిట్లు, 861 వీవీప్యాట్లను అధికారులు, సాంకేతిక నిపుణులు తనిఖీ చేస్తున్నారన్నారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్యక్రమంపై గ్రామసభ

*పాలకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మేజర్ గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్‌కు పట్టణ కేంద్రంలో ప్రత్యేక దృష్టిపెట్టి పారిశుధ్య కార్యక్రమంతోపాటు సుందరీకరించాలని అన్నారు. జడ్పీ నిధులతో పాలకుర్తి అంగడిలో సుమారు పదిలక్షలతో మార్కెట్ షెడ్లు నిర్మించామన్నారు. అదేవిధంగా మహిళలకు పురుషులకు రూ.5లక్షలతో బాత్రూమ్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, గ్రామ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# నర్సంపేట మెడికల్ కళాశాల మంజూరికి గ్రీన్‌సిగ్నల్

## -హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మంజూరి చేసిన మెడికల్‌కళాశాలలో నర్సంపేటకు కళాశాల ఇస్తున్నట్లు అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ రావడంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో 8 మెడికల్ కళాశాలు మంజూరి చేస్తున్నట్లు ప్రకటించగా అందులో వరంగల్ జిల్లాకు సంబందించి నర్సంపేటకు కేటాయించారు. తాజాగా ఐదు కళాశాలలు మంజూరి అయినట్లు ఆమోదం రావడం అందులో నర్సంపేట కళాశాల ఉండటం ఎంతో ఆశ్చర్యమని పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు వైద్య వృత్తిని అభ్యసించడానికి ఎంతో అనువుగా ఉంటుందని పెద్ది అన్నారు. తాను ముందస్తు చూపుతో ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించడం అదేవిధంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేయడం వల్లే మెడికల్ కాలేజి ఏర్పాటుకు అవకాశం దక్కిందన్నారు. దీనిని ఆధారం చేసుకొని డాక్టర్ విమలథామస్ కమిటీ వారు నేడు క్లియరెన్స్ ఇవ్వడం హర్షనీయమన్నారు. ఈ విద్యాసంవత్సరం నుండే తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. కళాశాల శాశ్వత భవనాల నిర్మాణం, ఇతర వసతుల కోసం రూపాయలు 183 కోట్ల మంజూరి ఇచ్చిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్థానిక నాయకులు, వెంటనే టెంటర్లు ఇప్పించి నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వంద సీట్ల ఎంబిబిఎస్ అడ్మీషన్లకు అనుమతులు ఇవ్వగా నేటి ప్రభుత్వం 50 సీట్లకు కురించడం సరికాదన్నారు. దీనివల్ల భవిష్యత్‌లో పీజీ తరగతులు రావడానికి సమస్యలు తలెత్తుతాయన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇట్టి విషయాలను పరిశీలించి నర్సంపేటలో త్వరితగతిన కళాశాల భవన నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# తెగుళ్లను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

## -జిల్లా వ్యవసాయాధికారిని ఉష

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

వివిధ రకాల పంటలకు సోకే తెగుళ్లను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిని డి.ఉష అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం పంటక్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సలహాలు సూచనలు అందించారు. వరిపంటలో కాండం తొలుచు పురుగు నివారణకు లింగాకార్షక బుట్టలు వాడాలన్నారు. అలాగే పంట 20 నుండి 25 రోజుల్లో కార్బోక్యూరాన్ గులికలు వేయాలన్నారు. అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోన్ మ్యాకోజెల్ మందులను పిచికారి చేయాలన్నారు. కలుపు నివారణ వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఎంతో ప్రమాదకరమన్నారు. వీటి నివారణకు వేపనూనె వంటివి వాడాలన్నారు. అలాగే కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోక్యూరాన్ గులికలు వేయాలన్నారు. ఎలాంటి సందేహాలు, అనుమానాలు ఉన్న వ్యవసాయ అధికారులు, సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎఫ్ కన్సల్టెంట్ సారంగం, ఎఇవో వినయ్, రైతులు పాల్గొన్నారు.



# సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా గోపాల్‌నాయక్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో గల సంత్‌సేవాలాల్ మహరాజ్ ఉత్సవ కమిటీని బుదవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు సంఘ బాధ్యులు తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా భూక్య గోపాల్‌నాయక్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అజ్మీరశంకర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా లావుద్య తిరుమల్‌చౌహాన్, మాలోతు మోహన్, మూడు పూల్‌సింగ్‌నాయక్, కార్యదర్శులుగా లునావత్ జయరామ్ నాయక్, ఇస్లావత్ పద్మాబాయి, గుగులోతు జగన్, గుగులోతు రాజు, అజ్మీర శోభన్, వాంకుడోతు బాలులు ఉన్నారు. అలాగే ముఖ్య సలహా దారులుగా బానోతు లక్ష్మణ్‌నాయక్, కొర్ర రాజన్న, భూక్య సమ్మయ్య, బానోతు జేతురామ్‌నాయక్, బానోతు ధన్‌సింగ్, అలాగే కార్యనిర్వా హకులుగా మాతృరాథోడ్, భూక్య జీవన్‌నాయక్‌తో పాటు సభ్యులు ఉన్నారు.





# తిమ్మంపేట మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ అద్యక్షురాలుగా మండల వనమాలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుదవారం మహిళా సమావేశం జరిగింది. ఉపాధ్యక్షురాలు దండు అనిత, బొంత పూజిత, కార్యదర్శి సౌదారపు మంజుల,సహాయ కార్యదర్శి మామునూరి రజిత, కోశాధికారి మేక రాధిక, కమిటీ సభ్యులు శైలజ, దండు స్వప్న, సుజాత, దొనపాటి సుజాత, కుసుమ అనసూయ పొదిల భాగ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గిన్నె నర్సింహస్వామి, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా మన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన పరిచేవిధంగా పాటు పడుతామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామాల్లో మొదలైన ప్రత్యేక పారిశుద్ధ్య నివారణ పనులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ పనులు ముమ్మరంగా ప్రారంభం అయ్యాయి. గ్రామాలు ఆవాస ప్రాంతాల్లో రాష్ట్ర ప్రబుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి 14వరకు ప్రత్యేక పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. రోజుకో తీరుగా పారిశుద్ధ్య కార్మికులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా తొలి రోజు గ్రామాల్లోని అంతర్గత రోడ్లను ఊడ్వటం, పిచ్చిమొక్కలను తొలగించడం పాడైన భవనాలు, చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఉదయం నుండే చేపట్టారు. అలాగే ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు సైతం పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.






# సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని నర్సంపేట సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు డా.ఉదయ్‌సింగ్, ఆంగోతు భద్రయ్య అన్నారు. ఫిబ్రవరి 15న లంబాడీల ఆరాధ్య దైవం, లంబాడీల ఆత్మగౌరవ ప్రతీక సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గతంలో జరిగిపినట్లు అధికారికంగా నిర్వహించారని తెలంగాణ ప్రభుత్వంని అలాగే ప్రభుత్వ పెద్దలని కోరుతున్నామన్నారు. ప్రతి తండాలో లంబాడ యువత, రాజకీయ నాయకులు, ఉద్యోగులు మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఐక్యత సంత్‌సేవాలాల్ మహారాజ్ భోగ్ బండాలో జయంతిని ఘనంగా నిర్వహించుకుకొని ఐక్యత చాటాలన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

ఖానాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పాఖాల ఆయకట్టు రైతులందరు చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామని రైతులు, ఎలాంటి అపోహలకు గురికావద్దని కాంగ్రెస్



మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని పాఖాల సరస్సు నీటిమట్టాన్ని బుదవారం నీటి మట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాఖాల నీటి మట్టం 22.9 అడుగులు ఉందని, గత నెల రోజుల నుండి పంటలకు నీటిని విడుదల చేసిన 9 ఇంచుల నీటిమట్టం పెరిగిందని అన్నారు. మూడు మోటర్లతో నీటిని విడుదల చేస్తున్నామని చివరి పంటలకు నీళ్లందించే బాధ్యత మాదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్‌రావు, ముస్తఫలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఎఇ రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత రెండు వందల యూనిట్ల కోసం మీ గృహం వద్దకు మీటర్ రీడింగ్ కోసం వచ్చినప్పుడు మీ ఆధార్‌కార్డు నెంబర్ మీ రేషన్ కార్డు మెంబర్ ప్రజాపాలన దరఖాస్తు మెంబర్ విద్యుత్ వినియోగదారులు ఉచితంగా పొదుటకు ఈ నెంబర్ తెలియజేయాలన్నారు

# అవార్డుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మార్చి ఎనిమిది అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సాధికారత రంగాలలో కృషి చేస్తున్న మహిళలను రాష్ట్ర స్థాయిలో సన్మానించుటకు అర్హులైన మహిళల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి కే.మదురిమ తెలిపారు. మహిళల సాంఘీక, ఆర్థిక, సాధికారత రంగాలలో అసాధారణ పరిస్థితులలో విశేష కృషి చేసిన మహిళలు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని, దరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం జీ-1 బ్లాక్, కలెక్టరేట్, సుబేదారి, హన్మకొండలో ఈ నెల 17వ తేది ఐదు గంటలలోపు అందజేయాలని పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని డిడబ్ల్యూవో మధురిమ తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కుందూరుపల్లి, మహబూబ్‌పల్లి గ్రామాల్లో ఇద్దరు మృతి చెందగా వారి కుటుంబాలకు బుధవారం 9వ వార్డు



కౌన్సిలర్ తొట్ల సంపత్, అలగం సుధాకర్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మహబూబ్‌పల్లికి చెందిన రౌతు లక్ష్మి, కుందూరుపల్లికి చెందిన బొచ్చు సమ్మయ్య మరణించగా వారి కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యంను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజాల రవీందర్‌గౌడ్, గసిగంటి భద్రయ్య, గోపాల్, మంగ రమేష్, రాజకోంరు, కలువల రాజయ్య, సమ్మయ్య, చెట్టి రవి, రమేష్, అల్గం మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

## క్యాంపు క్రాఫ్ట్ ముగింపు శిక్షణ కార్యక్రమం

*భూపాలపల్లి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సుభాస్ కాలనీలో బుధవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పైనరింగ్, క్యాంప్ క్రాఫ్ట్ శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జండా వందనంలో హాజరు అయ్యారు.




మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలు పలువురు స్కౌట్స్ అండ్ గైడ్స్ హాజరయ్యారు. ఈ క్రమంలో డివైపీఎం బి శ్యాంప్రసాద్, డి సంజీవరావు తదితరులు పాల్గోన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర అవార్డులకొరకై దరఖాస్తుల స్వీకరణ

*కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన సాంఘిక ఆర్థిక సాధికారత రంగాలలో అసాధారణ పరిస్థితులలో విశేష కృషిచేసిన మహిళలకు రాష్ట్రస్థాయిలో అవార్డులతోపాటు సత్కరించుట కొరకై దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని, కావున అర్హతగల వారు పూర్తి వివరాలు సంబంధించి మెయిల్ లేదా హార్డ్‌కాపీ ద్వారా కమిషనర్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ హైదరాబాద్ కార్యాలయంలో సమర్పించి రెండు కాపీలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో వరంగల్ (టీటీడీ కళ్యాణమండపం పక్కన ఆర్ అండ్ బి క్వార్టర్స్) ఈనెల 15వ తేదీ సాయంత్రం 5గంటల వరకు సమర్పించగలరని మహిళా శిశు వికలాంగుల వయోవృద్దుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎం.శారద ఒక ప్రకటనలో తెలియచేశారు.

## బల్దియాలో రెవెన్యూ సమస్యల మేళా

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

బల్దియాలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ(పన్నుల) సమస్యల పరిష్కారం మేళాలో నగర ప్రజల నుంచి 25దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటి నిర్మాణం యొక్క ఇంటి పన్ను, సవరణ, ఇంటి యజమాని పేరు సవరణ, ఇంటి నంబర్ సవరణ, ఖాళీ స్థలానికి పన్నువిధింపు, ఖాళీ స్థలం పన్ను ఇంటిపన్నుకు మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనిల్, హబీబ్ పాల్గొన్నారు.

## అలరించిన బొమ్మల కొలువు ఆకట్టుకున్న ఆకృతులు

*భూపాలపల్లి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో స్థానిక బంగ్లాస్ ఏరియా పంక్షన్ హాల్‌లో బుధవారం సేవా సమితి అద్యక్షురాలు బళ్లారి మాదవి శ్రీనివాసరావు అద్యక్షతన బొమ్మల కొలువు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎన్ శారద బలరాం, కళ్యాణి ఎన్‌వికే



శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి బొమ్మల కొలువును ప్రారంభించారు. తెలంగాణ సంసృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా సంక్రాంతి లక్ష్మి, అయోద్య రామమందిరం నమూనాల బొమ్మలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతర, వినాయకుడు, శివుడు, సింగరేణి తల్లి వంటి రకరకాల నమూనాలతో బొమ్మలను ఏర్పాటు చేయగా ఆకట్టుకున్నాయి. వన్యప్రాణుల సంరక్షించటం, పల్లే వాతావరణం వివిధ అంశాలపై అవగాహన కల్పించే బొమ్మలు పలువురిని ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువు తెలుగు సాంప్రదాయాలను గుర్తు చేయడమే కా కుండా ఇప్పటి వరకు వాటిని కాపాడుకుంటున్నట్లు ప్రతిబింబించే విధంగా తయారు






చేయటం పట్ల పలువురు సంతోసం వ్యక్తం చేశారు. బొమ్మల కొలువు సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లలిత కేహెచ్ఎన్ గుప్తా, వాసవి జివిఎల్ ప్రసాద్ తదితరులు పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి07, ప్రభాతవార్త*

ఈనెల 11న జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా రెవిన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులు ఇనిగాల కృష్ణమూర్తి కోరారు. హన్మకొండలోని కేఎల్ఎన్ కన్వేషన్ హాల్ భీమారంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటి కలెక్టర్స్ అసోసియేషన్ అద్యక్షులు, రెవిన్యూ ఉద్యోగుల జేఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించే సమ్మేళనంకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమ్మేళనంలో గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలుగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు జరిగిన అన్యాయం, గత ప్రభుత్వం రెవిన్యూ ఉద్యోగుల పట్ల వహించిన నిర్లక్ష్యం రెవిన్యూ శాఖను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఉద్యోగుల భవిష్యత్ కోసం, బలోపేతం కోసం నిర్వహించే ఈ సమ్మేళనంకు పూర్వ విఆర్‌ఏలు, విర్వోలు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న అటెండర్ స్థాయి నుండి డిప్యూటి కలెక్టర్ స్థాయి వరకు హాజరు కావాలని కోరారు.



## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

*చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగోమ్ముల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రమాబాయి అంబేద్కర్, భారత రాజ్యాంగాన్ని రచించినప్పుడు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్‌కు చేదోడు వాదోడుగా ఉంటూ ఉద్యమ పోరాటానికి మద్ధతు తెలిపిన మహసాద్వి అని రాష్ట్ర కమిటీ నాయకుడు మల్లయ్య కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్ని యుగేంధర్, జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, మండల నాయకులు గుర్రపు రాజమౌళి, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, నేరెళ్ల సమ్మయ్య, గాలికపు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ స్త్రీమూర్తి రమాబాయి

### -ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

*కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదర్శ స్త్రీ మూర్తి మాత రమాబాయి 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..భారతరత్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రమాబాయి గృహిణీగా, సమాజ సేవకురాలుగా, సేవా గుణంతో ఎంతో మంది అభాగ్యులకు సేవ చేసిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ మాదిగ,, ఇందారపు సమ్మయ్య మాదిగ, తుంగపెల్లి సాత్విక్ మాదిగ, ఇందారపు రాజేష్ మాదిగ, చిలుముల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీల్లో గ్రామసభలు

- రుద్రంపూర్, గౌతంపూర్, శ్రీఇంక్లైన్ పంచాయతీల్లో నిర్వహణ

చుంచుపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, శ్రీ ఇంక్లైన్ పంచాయతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా, కలెక్టర్ల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచయాతీల ప్రత్యేక అధికారుల నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీవో గుంటి సత్య నారాయణ పాల్గొని మాట్లాడుతూ... సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ తొమ్మిది రోజులు జరగబోవు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లోని రోజువారి పనులు



షెడ్యూల్ ప్రకారం ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగుతున్న విషయాన్ని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ ఎంపీపీ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మరో గ్యారెంటీ పథకాన్ని రాష్ట్ర



ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయాన్ని సాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో జాతిపిత గాంధీజీ, దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీల్లో రెండు పతకాలకు ఆమోద ముద్రవేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో రెండు పథకాలను ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్‌ను అందించేందుకు ఆమోదించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, దేవి ప్రసన్న, సుందర్‌లాల్ కోరి, భూదాస్ కనకరాజు, గౌస్, ఆయుబ్‌ఖాన్, భూపతి అశోక్, రవి, పల్లపు సాగర్, పల్లపు విజయ్, అల్లూరి సంపత్, వాసిరెడ్డి వెంకన్న పాల్గొన్నారు.



## జెన్కో రాష్ట్రస్థాయి క్రీడల్లో 5,6 దశల క్రీడాకారుల ప్రతిభ



పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

కేటీపీఎస్ 5,6 దశల బాస్కెట్ బాల్, హాకీ క్రీడాకారులకు సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఘన సన్మానం చేశారు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జెన్కో రాష్ట్రస్థాయి పోటీల్లో బాస్కెట్‌బాల్, హాకీ టోర్నమెంట్లఓ పాల్గొని ప్రతిభ కనపర్చిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ... క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తాయని అన్నారు. టీఎస్ జెన్కో స్థాయి క్రీడలలో మన కేటీపీఎస్ 5,6 దశలకు మంచిపేరు తీసుకొచ్చిన ఉద్యోగులను పేరుపేరున అభినందించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావుతో పాటు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎస్ఈ మోక్షవీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ వీరస్వామి, వైటీఎంకే రాజు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ అరుణకు డాక్టరేట్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



పాత కొత్తగూడెంలో ఉన్న గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అధిపతిగా అధ్యాపకులుగా అరుణ విధులు నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ మల్లారెడినడ సారధ్యంలో హైదరాబాద్ సంస్థానంలో మహిళా విద్యాభివృద్ధి 1853-1940 అనే అంశంపై పరిశోధన సమర్పించి డాక్టరేట్ డిగ్రీని పొందారు. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ చరిత్ర విభాగంలో డాక్టరేట్ అందుకోవడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అరుణని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కూడా వీరికి అభినందనలు తెలిపారు.

## పంచాయతీల్లో పారిశుధ్యంపై గ్రామసభలు



చండ్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై బుధవారం గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పారిశుధ్యంపై చేపట్టనున్న పనులపై చర్చించారు. రోజువారీగా చేపట్టే ఈ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామస్తులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. గ్రామసభలతో పాటు ర్యాలీలు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో రేవతి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుంది

చండ్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

కార్మికులు, కర్షకుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే ఉమర్ విమర్శించారు. మండల కేంద్రంలోని చండ్రుగొండలో సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... ఈ నెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యాపార వర్గాలకు పెద్దపీట వేస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెకు సహకరించాలని కోరారు. పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, బొర్ర కేశవులు, వరికూటి వెంకట్రావ్, జడ శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కేవీ రంగాకిరణ్





కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన జిల్లా పదాదికారుల మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నరేంద్రమోదీ అనుకూల పవనాలు వీస్తున్నాయని, దేశవ్యాప్తంగా బీజేపీ ఈసారి 400 పార్లమెంట్ స్థానాలు మార్కును దాటబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను ఈసారి బీజేపీ గెలవబోతుందని అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, మడివి రవి, గుగులోత్ రామచందర్ నాయక్, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, పసుమర్తి సతీష్, ముత్యాల వెంకటేశ్వర్లు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేషన, కుంజా ధర్మా, కొలికపోగు మునలయ్య, బోడా సురేందర్ నాయక్, చీరా సరస్వతి, సలీం, బలగాని గోపీకృష్ణ, బిక్షపతి, నరేంద్రబాబు, బాలరాజులు పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పల్లెలు అభివృద్ధికి ప్రభుత్వం ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 8వ తేదీన యువత, మహిళలు, పంచాయతీ ప్రజలు, ప్రముఖులు, అధికారులతో శ్రమదానం నిర్వహించాలని అన్నారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని, రహదారులపై చెత్తకుప్పలు, మట్టి దిబ్బలును తొలగించి పరిశుభ్రం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## బర్లిపిట్ ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించిన ఏఐటీయూసీ నాయకత్వం



కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

కార్పోరేట్‌లోని ఫిల్టర్‌బెడ్‌లో మంచినీటి సరఫరా పరిస్థితులను ఏఐటీయూసీ ప్రతినిధులు పరిశీలించడానికి సివిల్ విభాగం అధికారి అయిన సివిల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవితో కలిసి పరిశీలించారు. మంచినీటి ఛాంబర్‌ను, క్లోరినైజేషన్ ప్లాంట్‌ను పరిశీలించి కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరారు. అందుకు స్పందించిన సివిల్ అధికారి ఛాంబర్ల పర్యవేక్షణ గురించి, అందులో నీటిలో పేరుకుపోతున్న నాచు, అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని దానిని ప్రతీరోజు శుభ్రం చేయడానికి మనుషుల్ని కేటాయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, వీరస్వామి, రమణమూర్తి, రాములు, గట్టయ్య, నీతిన్, క్రిష్టఫర్, బదుగు రమేష్‌లు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు రెడిమెడ్స్ ,విరివిగా సిమెంట్ పరికరాల తయారీ


**-పెరుగుతున్న వినియోగం**

**-గ్రామాల్లో నూతనంగా వెలుస్తున్న తయారీ కేంద్రాలు**

**-ఇటుకల నుంచి దర్వాజలు, కిటికిల వరకు**

**-పల్లెవాసులకు ఉపాధి అవకాశాలు**





*పరకాల- ప్రభాతవార్త*

ఇటీవలి కాలంలో భవన నిర్మాణ రంగానికి స్వర్ణ యుగమనే చెప్పవచ్చు ఆ రంగంలో అనేక నిర్మాణాలు రావడమే అందుకు నిదర్శనం. సిమెంట్ రింగులు, కిటికిలు, ఇటుకలు, వెంటిలేటర్ల వాడకం రోజు రోజుకు పెరుగుతోంది. ఒకప్పుడు గృహ నిర్మాణాలకు మట్టి ఇటుకలు, కలప కిటికీలు వాడటంతో పాటు రాత్రి కిటికీలు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం గ్రామాల్లోని ప్రజలు ఎక్కువ శాతం సిమెంట్ వస్తువుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో వాటి వాడకం ఘననీయంగా పెరిగిపోయింది. అంతేకాకుండా ప్రభుత ప్రాధాన్యత కార్యక్రమాలైనా ఇటింటికి మరుగుదొడ్డి నిర్మాణం, పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకలు, రింగులు వాడకంతో సరఫరాకు డిమాండ్ పెరిగింది. దీంతో సిమెంట్ వస్తువులకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కొందరు వ్యాపారస్తులు సిమెంట్ వస్తువులను తయారు చేయడం కోసం తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎందరికో లభిస్తున్న ఉపాధి... సిమెంట్ ఇటుకలు, రింగులు తయారీ యూనిట్లలో ఐదు నుంచి 10 మందికి ఒక్క తయారీ కేంద్రం వద్ద ఉపాధి లభిస్తుంది. ఎక్కువ శాతం సిమెంట్ ఇటుకలు, రింగులు, కిటికీలు తయారు చేస్తున్నారు. దీంతో సంవత్సరం పొడవున కూలీలకు ఉపాధి దొరుకుతూనే ఉంది. వస్తువులు తయారు చేసే పరికరాలను తరళించేందుకు సులువుగా ఉంటంతో ఎక్కువ డిమాండ్ ఉన్న చోట గ్రామాల్లోనే తయారు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుంది. రహదారి పక్కన యూనిట్లను ఏర్పాటు చేస్తుండటంతో తయారు చేసిన సిమెంట్ వస్తువులను తీసుకెళ్లడానికి ప్రజలకు సులువుగా ఉంటుంది. దీంతో ఇటు ఉపాధికి ఉపాధి అటు వ్యాపారానికి వ్యాపారం జరుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. అనేక పరికరాల తయారీ.... ఇటుకల తయారీకి సిమెంట్ రాతిఫౌడర్, జిప్సం వంటి ముడి సరుకులను వినియోగిస్తున్నారు. ఇటుకలే కాకుండా అన్ని సైజుల రింగులు కిటికిలు, గోలాలు, స్థంబాలు, పూలతొట్టు వెంటిలేటర్లు, నీళ్లకుండీలు, పూలకుండీలు ఆకర్షించే విధంగా తయారు చేస్తున్నారు. వాటి తయారికి ముందుగా ముడి సరుకులను మిశ్రమంగా చేసి కావాల్సిన సైజుల్లో సిమెంట్ వస్తువులను తయారు చేస్తున్నారు. తయారు చేసిన సిమెంట్ వస్తువులకు వారం రోజుల పాటు ప్రతి రోజు నీటిని చల్లుతూ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కాగా వినియోగదారుల నుంచి వచ్చే ఆర్డర్ల ఆధారంగా సిమెంట్ వస్తువుల తయారికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో డిమాండ్ ఉండటంతో కొన్ని చోట్ల వస్తువలు తయారు చేసి నిల్వ చేస్తున్నారు. మరికొన్ని చోట్ల డిమాండ్ వచ్చే కొద్ది తయారు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాల్లో వస్తువుల తయారి కేంద్రాలు జోరుగా వెలిశాయి. ప్రజలకు అందుబాటులో కొంత మేరకు లాభం చేసుకొని విక్రయిస్తూ నిర్వాహకులు లాభాలు గడిస్తూనే కొంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు.

# పార్లమెంట్ సీటు ఆనంద్‌కుమార్‌కు టికెట్ కేటాయించాలి

*పరకాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

పార్లమెంట్ సీటు ఆనంద్‌కుమార్‌కు టికెట్ కేటాయించాలనీ పరకాల నియోజకవర్గంలోని అన్ని మండల పాస్టర్స్ డిమాండ్ చేశారు. క్రైస్తవ సమాజానికి న్యాయం జరుగాలంటే పర్లమెంట్‌లో గొంతువిప్పే నాయకుడు ఆనంద్‌కుమార్ మాత్రమే అని ఫాస్టర్లు అన్నారు. కాంగ్రెస్ టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. పట్టణంలోని బీసీ కాలనీలో బెతిస్తా ప్రధానమందిరంలో పరకాల నియోజకవర్గంలోని పరకాల మండల అధ్యక్షుడు ఆర్.మోజెస్‌ఫాస్టర్ ఆధ్వర్యంలో ఫెలోషిప్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సేయింట్ పాల్ స్కూల్ అదినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ అప్పరెంట్ ఎంపి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే పార్లమెంట్‌లో మన గొంతు వినిపివ్వాలి. మన వ్యవస్థ రాజకీయంతో ముడిపడి ఉందని రాజకీయాలు మనకు ఎందుకులే అనే సాకునుండి విముక్తి పొందుతామన్నారు. రాజకీయంగా క్రైస్తవులు ఎదిగినప్పుడే మన గొంతు పార్లమెంట్‌లో వినిపించి క్రైస్తవులను కాపాడుకోగలం. సువార్తను ప్రకటించగలం. ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను క్రైస్తవుడిగా ఆలోచించండి. క్రైస్తవుల జరుగుతున్న దాడుల గురించి సువార్తను అడ్డుకుంటున్న మతోన్మాదుల గురించి మాట్లాడటానికి మన హక్కులు మనకు దక్కాలంటే పార్లమెంట్ ఒక క్రైస్తవ సమాజానికి అవకాశం ఇవ్వాలని అన్నారు. ప్రభువు ఆశిస్సులతో అంతా మంచే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రర్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్, పొలెపాక ఇమ్మానియేల్, లజరన్, పరకాల మండల సెక్రటరి బొచ్చు సల్మాన్, సంగెం మండల సెక్రటరి చంద్రశేఖర్, నడికూడ మండలం సెక్రటరి జయరాజ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటి ఏకగ్రీవం -అధ్యక్షులు సుందర్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా షరీఫ్

*గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:*

తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం మండల కేంద్రంలో మాచర్ల సుందర్‌కుమార్ అద్యక్షతన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహాసభ జరిగింది. ఈసందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.మంగయ్య, జి.భద్రునాయక్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం మండల నూతన కమిటిలో మండల అద్యక్షులుగా మాచర్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా షేక్ షరీఫ్, ఉపాద్యక్షులుగా టి.తులసిదాస్, డి. స్వర్ణలత, కోశాధికారిగా ఎండి అబ్దుల్ ఖదీర్, కార్యదర్శులుగా ఎం.రాము, కే.దేవేందర్, డి.పద్మ, పి.విజయ, ఎల్.సునిత, కె.రాజేశ్వరీ, మహిళా కార్యదర్శిగా జె.సుశీల, అకాడమిక్ కన్వీనర్‌గా సిహెచ్ సుబ్బారావు, సాంస్కృతిక కన్వీనర్‌గా ఎం.రేణుక, జిల్లా కమిటి సభ్యులు కె.రామకృష్ణ, ఏ.ధనలక్ష్మీ, ఆడిటర్ ఎం.రవీంద్రప్రసాద్, లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అద్యక్ష ప్రధానకార్యదర్శి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచి కెటాయించాన్నారు. పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారులను, ఉపాధ్యాయ పోస్టులను భర్తి చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. 317బాదితులకు న్యాయం చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు.





# తొర్రూరు వార్త

## సార్వత్రిక సమ్మేను విజయవంతం చేయండి

*గార్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త:*



కేంద్రప్రభుత్వ అమలు చేస్తున్న విధానాలను నిరసిస్తు దేశవ్యాప్తంగా ఈనెల16న తలపెట్టనున్న సార్వత్రిక సమ్మేలో గ్రామదీపికలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. 16న తలపెట్టిన సార్వత్రిక సమ్మె స్దందర్బంగా ఐకెపి, విఓఎల సంఘం ఆద్వర్యంలో ముందస్తు సమ్మె నోటీస్‌ను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటుపరం చేయడం, కాంట్రాక్టు విధానాలను రద్దుచేయాలని, సమానపనికి సమానవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక కోడులను రద్దుచేయాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీలను వెంటనే భర్తి చేయాలని, కనీసవేతనం 26వేలు చెల్లించాలని డిమాండ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మోడెం వినోద, లక్ష్మీ, మౌనిక, రమా, సైదులు, తదితరులున్నారు.

## బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్న బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల తమ పాలనలో పూలే విగ్రహం ఏర్పాటు



చేయాలనే సోయిలేని కవిత ఇప్పుడు విగ్రమం పెట్టాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందుగా మీమీ పార్టీ కార్యాలయాల్లో పూలే విగ్రహాలు ఏర్పాటు చేసుకొని మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రగతిభవన్‌కు పూలే పేరు పెట్టిన విషయాన్ని మర్చిపోయారన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బీసిలకు ఒరిగిందేమి లేదన్నారు. బిఆర్ఎస్ మోసాలను గ్రహించిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో దిమ్మతిరిగే తీర్పు ఇచ్చారన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు విషం చిమ్ముతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పింద్రాల రాందాసు, సాగర్, రామరాజు, కుమార్, మల్లేష్, విక్రమ్, హన్మంతు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*మరిపెడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త*



గత కొంతకాలంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు కేలోతు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజుకు సంబందిత సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఏఎన్ఎం, ఆర్‌ఫిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. కార్మికులు ప్రమాధంలో మరణిస్తే రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు వారి దహన సంస్కారాలకు రూ.30వేలు చెల్లించాలన్నారు. కార్మికులందరికి ఇళ్లస్థలాలు మంజూరు చేసి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, నాగరాజు, గణేష్, నాగేశ్వర్‌రావు, రామ్‌లాల్, మహేందర్, అమర్‌సింగ్, పద్మ, లక్ష్మి, బి.పద్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# వట్టెవాగు జాతరలో గుడిమెలుగుడు వేడుక

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క సారాలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం గుడిమెలుగుడు వేడుకను నిర్వహించారు. జాతర సాంప్రదాయంలో భాగంగా జాతర ప్రారంభానికి ముందు తొలుత గుడి మెలుగుడు, తర్వాత వారం మండమెలుగుడు పండుగ జరుపుతారు. పెద్ద మేడారం జాతరకు అనుబంధంగా గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని మచ్చర్ల అటవీ ప్రాంతంలో చింతలగట్టు వట్టెవాగు జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఈనెల 21 నుండి వనదేవతల జాతర జరగనున్న క్రమంలో ముందస్తు వేడుకల ఆనవాయితిగా జాతర కమిటీ, పూజారుల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం గుడి మెలుగుడు వేడుక నిర్వహించారు. ఇక్కడ జాతర ప్రారంభం నుండి ఈ సంవత్సరమే మొదటి సారిగా గుడి మెలుగుడు వేడుకకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అటవీ ప్రాంతంలో గుట్ట గడ్డిని సేకరించి జాతర ప్రాంగణంలో తాత్కాలికంగా గుడి నిర్మాణం చేసారు. మామిడి తోరణాలతో, పూలతో గుడిని అలంకరించారు. జాతర పూజారులందరు ఈ ప్రక్రియలో భాగస్వాములై అమ్మవార్లకు గుడి మెలుగుడు ఉత్సవం నిర్వహించారు.



కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పెనక నాగయ్య, సహదేవులు, పూజారుల కమిటి అధ్యక్షుడు దారం సిద్దులతో పాటు పలువురు ఈ వేడుకలో పాల్గొన్నారు. వచ్చే బుధవారం జాతర వద్ద మండ మెలుగుడు పండుగ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## బహిరంగ సభకు తరలిరావాలి

*గంగారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మార్చి 3న ఖమ్మంలో మూడు విప్లవ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్యత జాతీయ బహిరంగ సభకు పెద్దెత్తున తరలిరావాలని సిపిఐఎంల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. ఈమేరకు బుధవారం గంగారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బహిరంగ సభ దకరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, ఆకలి చావులను రూపుమాపాలంటే విప్లవం ఒకటే పరిష్కారం అన్నారు. ఆ క్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా, సిపిఐఎంఎల్ రెవెల్యూషనరీ ఇన్సెటివ్, సిపిఐఎంఎల్ అనే మూడు విప్లవ సంస్థలు ఐక్యమై వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన రిజర్వేషన్లను పరమత సహనాన్ని రద్దు చేయనున్న బిజెపి కుట్రలను తిప్పి కొట్టడానికి



సంఘటితం కావాలన్నారు. రాష్ట్ర ప్రజలకు రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఈరెల్లి మల్లేష్, రాజు, అలవాల నరేష్ పాల్గొన్నారు.

# ముల్కనూర్ సమ్మక్క ఉత్సవ కమిటీ ఏర్పాటు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయగా బుధవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ గద్దె దగ్గర ముల్కనూర్ మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు హాజరై ఉత్సవ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌లకు కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. అనంతరం సమ్మక్క చైర్మన్, డైరెక్టర్లు సమ్మక్క గద్దె, సార్లమ్మ గద్దెలకు టెంకాయలతో పూజలు నిర్వహించారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల వీరస్వామి చైర్మన్‌గా 14 డైరెక్టర్లతో సమ్మక్క జాతర ఉత్సవ కమిటీ డైరెక్టర్లుగా గుడి కందుల సమ్మయ్య, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొదురుపాక శ్రీనివాస్, కాసగోని లలిత, కొత్తపల్లి సమ్మయ్య, దొంతర వేణి రవి, రుద్రాక్ష సాంబమూర్తి, సుతారి రాజమౌళి, జక్కుల ప్రకాశం, గన్న వేణి కొమురయ్య, మాచర్ల సదానందం, సాగంటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జిల్లా కోఆప్షన్ సభ్యుల



అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, ఎండిపిఓ ఎల్.భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, ముల్కనూర్ ఎంపీటీసీ అప్పని బిక్షపతి, పద్మ, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, మాజీ సమ్మక్క చైర్మన్ మాడుగుల అశోక్, డాక్టర్ ఎద్దులాపురం తిరుపతి తదితర ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి నేనున్నాను

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడవద్దు, నేనున్నానని మాజీ ఎమ్మెల్యే సతీష్ అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే సతీష్, జెడ్పీ చైర్మన్ సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి రవాణా శాఖ మంత్రిగా నియమితులైన స్థానిక ఎమ్మెల్యే ఫ్రీ బస్సు సౌకర్యం కాదు అన్ని రూట్‌లో రవాణా సౌకర్యం కల్పించాలని, బస్సుల సంఖ్య పెంచాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు లక్ష ఎకరాల వ్యవసాయ భూములకు నీరు అందించడం కోసం ప్రాజెక్టు పరిమాణం పెంచినమని, ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టి ప్రాజెక్టు అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి ఎల్లవేళలా మాతో పాటు నాయకుల, కార్యకర్తల సహకారం ఉంటుందని, 80 వేల ఓటర్ల మెజారిటీ ఉందని, వారి కోసమే అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాడుతామని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడే అవగాహన లేని నాయకులు సాంకేతిక అవగాహన లేకుంటే మాట్లాడకండి, బ్యారేజ్‌కి



డ్యాముకు తేడా తెలుసుకోవాలని హితవు పలికారు. మోసపూరిత హామీలతో కానంరగెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, కేటీఆర్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని కొనసాగిస్తున్నారని జెడ్పి చైర్మన్ సుధీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, వైస్ ఎంపీపీ ఎజ్రా, జడ్పీటీసీ వంగ రవి, జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫుద్దీన్, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మండల సురేందర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు లాజరస్ నవాబ్ పాషా, ముల్కనూర్ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి, బొల్లంపల్లి రమేష్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం తదితర బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలలో ప్రత్యేక పారిశుద్య పనులు

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుద్య ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో బుధవారం పారిశుద్య పనులు చేపట్టినట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో బుధవారం గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, ఆయా గ్రామాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 15 వరకు వారం రోజుల పాటు చేపట్టాల్సిన కార్యాచరణను కూడా రూపొందించినట్లు తెలిపారు. గూడూరు మేజర్ పంచాయతి పరిధిలో ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పంచాయతి సిబ్బందిని సమావేశ పరచి పలు సూచనలు జారీ చేసారు.

## మినీ అంగన్వాడీల స్థాయి పెంపు

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో మినీ అంగన్వాడీ కేంద్రాలుగా కొనసాగుతున్న 22 కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రాజెక్టు అధికారి నిలోఫర్‌అజ్మీ తెలిపారు. ఈమేరకు మహబూబాబాద్ డిడబ్ల్యుఓ వరలక్ష్మి జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను అందుబాటులో ఉన్న 19 మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అందజేయడం జరిగిందని సిడిపిఓ తెలిపారు. ఈ అంగన్వాడీ కేంద్రాలు ఇకనుండి పూర్తి స్థాయి కేంద్రాలుగా కొనసాగుతాయని, ఆయా ప్రాంతాల ప్రజలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన జన్ను రాజు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బ్రాహ్మణపల్లి పృథ్వి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పరామర్శించారు. రాజు చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో యూత్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్‌తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్.బి.ఎస్.కె ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షునిగా కుమార్

*మహబూబాబాద్,ఫిబ్రవరి7,ప్రభాతవార్త*

ఆర్.బి.ఎస్.కె ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ కుమార్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఐఎంఎ హాలులో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష, డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నుకున్నారు. నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సంజీవ్‌నాయక్, అక్షిత, జనరల్ సెక్రటరీగా డాక్టర్ శివరామ్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ సౌజన్య, శ్రీజ, లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ అశోక్, రఘునాథ్, సుమలత, ట్రెజరీగా డాక్టర్ సాయిలక్ష్మి, సౌమ్యకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డాక్టర్ రేణుక, శ్రీలక్ష్మి భవాని, సుందర్‌లాల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన వారందరిక కృతజ్ఞతలు తెలిపి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె జిల్లా ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ విజయ్‌కుమార్, వడ్డెబోయిన శ్రీనివాస్, నోడల్ ఆఫిసర్ డాక్టర్ డి.కుమార్, వైద్యులు, మెడికల్ రిప్రజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ట్రాఫిక్ ఠాణా.!

**- లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్**
**- పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు**

*భూపాలపల్లి రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:*

భూపాలపల్లికి కొత్త ట్రాఫిక్ ఠాణా వచ్చేసింది. రోజు రోజూకు పెరుగుతు వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని జిల్లా పోలీసుశాఖ ఎస్పీ ప్రత్యేక చొరువతో ఠాణా ఏర్పాటు అయింది. బుధ వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ట్రాఫిక్ ఠాణాను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై



జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి ప్రారంభించారు. ట్రాఫిక్ ఠాణాకు ఎస్సైగా ఉన్న శ్రీనివాస్‌ను కుర్చీలో కూర్చోబెట్టి ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో అను మతులు వచ్చి అన్ని సౌకర్యాలు అందేలా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కావడం, జనాభా పెరగడం మూలంగా ట్రాఫిక్ పెరిగింద న్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాకున్నా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్న సిబ్బందితో ట్రాఫిక్ ఠాణా ఏర్పాటు చేసుకోవడం హర్షణీ యన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరు పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. త్వరలోనే కావాల్సిన పరికరాలు, వసతులు, సౌకర్యాలు



సమకూరేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నరేష్‌కుమార్, శ్రీని వాసులు, డీఎస్పీ రాములు, సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు శ్రావణ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## వెబ్‌సైట్‌లో బెల్లం సమర్పించే నమోదు ప్రక్రియప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ఆసియాలోనే అతిపెద్ద వనజాతర తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీసమ్మక్క, సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్ర కార్యంగా భావిస్తారని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతరకు వెళ్లలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రారంభించారు. తన వనవడు కొండా మురళీకృష్ణ పేరును మొట్టమొదటగా మీ సేవ వెబ్‌సైట్‌లో నమోదు చేసి బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌక ర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారాణాలతో సమ్మక్క, సారల మ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఐటిశాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటినుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, మీ సేవ (ఆప్‌లైన్), ద్వారా ఎవరి పేరు మీదైతే బంగారం సమర్పించా లనుకుంటు న్నారో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలు బుక్ చేసు కునే వెసులు బాటును దేవా దాయ శాఖ అందిస్తుంద



న్నారు. రాష్ట్రంలోని దాదాపు 5వేల మీ సేవా సెం టర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6వేల కేంద్రాలు) ఈ సేవలను అంది స్తాయి. దేవా దాయ శాఖ సంవత్సరం పొడ వునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుందన్నారు. బంగారం సమర్పణతో పాటు అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్టుమెంట్, టి.యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లయితే పోస్టల్ డిపార్టుమెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుంది. దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవా దాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్టుమెంట్, మీసేవ అధికారులు పాల్గొన్నారు.

# రామప్పలో ఆర్కియాలజీ అధికారులపై ప్రజాగ్రహం

**సిబ్బంది ఉన్నా ఆలయ ఆవరణలో మాంస భక్షణ**
**విధుల నిర్లక్ష్యం లో రామప్ప పురావస్తు అధికారులు**
**ఆర్కియాలజీ అధికారు లపై చర్యకు ప్రజల డిమాండ్**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయం ఇటీవల జరిగిన సంఘటన రాష్ట్రమేగాక దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దేవాలయం పరిరక్షణ, నియమ విబంధనలు అమలు చేయాల్సిన పురావస్తు శాఖ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో రామప్ప దేవాలయం ఆవరణలో ఏకంగా మాంస భక్షణ చేశారు. దీనిని అడ్డుకోవాల్సిన ఆర్కియాలజీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై పలువురు తమ నిరసన వ్యక్తం చేశారు. హన్మకొండకు చెందిన ఓ పాఠశాల యాజమాన్యం దేవాలయం సందర్శనానికి వచ్చి రామప్ప దేవాలయం ఆవరణలో విద్యార్థులకు మాంసంతో కూడిన భోజనం పెట్టారు. ఇదంతా పాఠశాలకు చెందిన నిర్వాహకులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మాంసంతో భోజనం వడ్డించారు. అక్కడే ఉన్న కొంత మంది భక్తులు వారిని నిలదీసి, వీడియోలో



చిత్రీకరించారు. ఈ వీడియో వైరల్ కావడంతో ప్రజలు సదరు పాఠశాల యాజమాన్యంపై రామప్ప భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామప్ప ఆలయంలో నిబంధనలను పాటించేలా చూసి, రామప్ప దేవాలయాన్ని పరిరక్షణ చేయాల్సిన బాధ్యత పురావస్తు శాఖ అధికారులపై ఉంది. అయితే రామప్ప దేవాలయంలో విధులు నిర్వర్తించే ఆర్కియాలజీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దేశం నలుమూలల నుండే గాక ప్రపంచ దేశాల నుండి రామప్ప కు వచ్చి దర్శించుకుంటున్న పరిరక్షాల్సిన బాధ్యత ఎండోమెంట్‌పై, పురావస్తు శాఖల పై ఉందని భక్తులు అంటున్నారు. ఇప్పటికైనా పురావస్తు శాఖ అధికారులు బాధ్యతాయుతంగా ఉండి రామప్ప దేవాలయాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :**

కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య వారోత్సవాల గ్రామసభను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను బుధవారం నుంచి



ఫిబ్రవరి 14వరకు ఏడురోజుల కార్యక్రమాలను గ్రామ స్థాయిలో నిర్వ హించడం జరుగు తుందని, అందులో భాగంగా బుధవారం నుంచి జిల్లాలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వ హించి గ్రామంలో ఎమైనా సమస్యలు ఉన్నా యా గుర్తించి ప్రత్యేక



పారిశుధ్యం కార్యాచరణ అమలు చేయడం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా పనులు చేస్తున్న సిబ్బందికి నగదు చెల్లింపులకు కేవైసీ అప్‌డేట్ చేసుకో వాలన్నారు. ఈ విషయంలో సంబంధిత పోస్టాఫీసు సిబ్బందికి జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ప్రత్యేకాధికారి కెఆర్. లత, గ్రామ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలను ఆన్‌లైన్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి

**-జిల్లా వైద్యాధికారి అంబరీష**

*మహబూబాబాద్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త*



జిల్లావ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సద స్సులో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌పోర్టల్‌పై అవగాహన కల్పించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో పనిచేస్తున్న వైద్యాధి కారులకు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరుపున ఆన్‌లైన్ పోర్టల్ ట్రైనింగ్ నిర్వహించి పోర్టల్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్కూల్, కాలేజి పిల్లలకి, అంగన్వాడి సెంటర్‌లో ఉన్న పిల్లలందరికి ఏ ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే గుర్తించి ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ కుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ క్యాలెండర్‌ను అవిష్కరించిన కలెక్టర్

*మహబూబాబాద్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డె బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ టిఎన్‌జివోస్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా డుతూ ఉద్యోగు లందరు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాదించి జిల్లాను రాష్ట్రంలో ముందుంచాలన్నారు. జిల్లాలో ఉద్యోగులకు ఏ సమస్య ఉన్న తాను సహకరిస్తానన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సకాలంలో అమలు కావాలన్నారు. అనంతరం వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను తప్పకుండా సకా లంలో అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మైస రోహిత్, ఉషారాణి, భాస్కర్, సోమని, సురేష్, రాజ్యలక్ష్మి, రంజిత్, వెంక టేశ్వర్లు, సాబీర్, గణేష్, ముజాహిద్, అవినాష్, ఫయాజ్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై ప్రతి ఒక్క ఓటరు అవగాహన కలిగి ఉండాలి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

ఎన్ని కలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషన (ఈవీఎంల) గురించి ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుదవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో



రాభోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్(ఈవీఎం), ప్రదర్శన కేంద్రం వద్ద రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈవీఎం ప్రదర్శన కేంద్రం వద్ద వినియోగిస్తున్న ఈవీఎం పనితీరు గురించి బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ పనితీరు గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంరద్భంగా ఓటు వేసినప్పుడు ఈవీఎం పనితీరు గురించి ఈవీఎం ప్రదర్శన కేంద్రం వద్ద పలువురికి ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్వో వై.వి.గణేష్, ట్రైని కలెక్టర్ శ్రద్ధాశుక్లా, సామా జికవేత్త, ఈ.వి.శ్రీనివాసరావు, హన్మకొండ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎన్నికల విభాగం సూప రింటెండెంట్ ప్రసాదరావు, అధికారులు సురేష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.